వాహనాల తనిఖీ

-రూ.6,33,500 నగదు పట్టుకున్న పోలీసులు

పెద్దశంకరంపేట, అక్టోబర్12 ప్రభాతవార్త: 161వ జాతీయ రహదారిపై కోలిపల్లి శివారులో ఏర్పాటు చేసిన పోలీస్ చెక్‌పోస్ట్ వద్ద గురువారం వాహనాల తనిఖీలో రూ.6,33,500 నగదును స్వాధీనం చేసుకున్నట్లు అల్లాదుర్గం సీఐ జార్జ్, పెద్దశంకరంపేట ఎస్ఐ బాలరాజ్‌లు తెలిపారు. వాహనాల తనిఖీ చేస్తున్న సమయంలో పిట్లం నుండి హైదరాబాద్ వెళ్తున్న రెండు వాహనాల నుండి ఈ నగదును స్వాధీనం చేసుకున్నట్లు వారు తెలిపారు. ఒక వాహనంలో 5 లక్షల 34 వేలు, మరో వాహనంలో 99 వేల 500 రూపాయలు స్వాధీనం చేసుకున్నట్లు వారు వివరించారు. ఈ డబ్బులు ఉన్నతాధికారులకు పంపించడం జరుగుతుందన్నారు. సంబంధిత బాధితులు సరైన ఆధారాలు చూపించి జిల్లా అధికారుల నుండి తమ డబ్బును పొందవచ్చని ఆయన పేర్కొన్నారు. ఆయన వెంట ఏఎస్ఐ సునీత, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే శశిధర్‌రెడ్డిని బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించిన మంత్రి హరీష్‌రావు

మెదక్ అర్బన్, అక్టోబర్12 ప్రభాతవార్త: మాజీ ఎమ్మెల్యే శశిధర్‌రెడ్డిని బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించిన రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు, ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్‌రెడ్డిలు. శశిధర్‌రెడ్డి గృహానికి వెళ్లి టీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించగా శశిధర్‌రెడ్డి సానుకూలంగా స్పందించారు. 2004 నుంచి 2009 వరకు మెదక్ అసెంబ్లీకి ప్రాతినిధ్యం వహించారు. ప్రజా పార్టీ నుంచి గెలుపొంది వైఎస్ఎస్. రాజశేఖర్‌రెడ్డి హయాంలో కాంగ్రెస్ పార్టీలో చేరి జిల్లాలో తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకున్నా రు. భారాస పార్టీ మెదక్ నియోజకవర్గంలో హాట్రిక్ సాధించేందుకు శశిధర్‌రెడ్డి చేరిక బలపడుతుందని భారాస భావిస్తుంది.

శశిధర్‌రెడ్డిని బిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానిస్తున్న మంత్రి హరీష్‌రావు

విద్యార్థిని తల్లిదండ్రులు, గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎంఈఓ సునీత

ఉపాధ్యాయునిపై అధికారుల విచారణ

గజ్వేల్, అక్టోబర్ 12 (ప్రభాతవార్త): వర్గల్ మండలం అనంతగిరిపల్లి పాఠశాలలో ఓ ఉపాధ్యాయుడు గత రెండు రోజుల క్రితం విద్యార్థినిని బొబ్బలు వచ్చే విధంగా చితకబాదాడు. ఇట్టి విషయం సోషల్ మీడియాలో వ్యాపించడంతో గురువారం పాఠశాల విద్యా శాఖ డైరెక్టర్ దేవసేన, సిద్దిపేట జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్‌రెడ్డిల ఆదేశాల మేరకు గజ్వేల్ మండల విద్యాధికారి సునీత అనంతగిరిపల్లి పాఠశాలకు వెళ్ళి బాలికను చితకబాదిన ఘటనపై విచారణ చేపట్టారు. అక్కడికి వెళ్ళిన ఎంఈఓను గ్రామస్తులు అడ్డుకొని ఉపాధ్యాయున్ని తమకు అప్పగించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయునిపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ పాఠశాల లోపలికి వెళ్ళకుండా అడ్డుపడి ధర్నా చేపట్టారు. అనంతరం ఎంఈఓ సునీత వారిని సముదాయించి ఉపాధ్యాయునిపై చర్యలు తీసుకునేవిధంగా పై అధికారులకు నివేదిక పంపుతామని, ఇలాంటి సంఘటనలు మరోసారి జరుగకుండా చూస్తామని హామీ ఇచ్చారు. విద్యార్థులను ఉపాధ్యాయులు కొట్టవద్దని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

విశ్వకర్మల సేవలు ఎనలేనివి

-మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి

రుంజ కళాకారున్ని సన్మానించి నగదు అందజేస్తున్న మున్సిపల్ చైర్మన్

గజ్వేల్, అక్టోబర్ 12 (ప్రభాతవార్త): విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి జీవిత చరిత్రను ప్రతి ఒక్కరు తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి అన్నారు. గత రెండు రోజులుగా రుంజ కళాకారులచే ఆర్‌అండ్‌ఆర్ కాలనీ ఎర్రవల్లిలో విశ్వకర్మ విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో విశ్వకర్మ మూలస్తంభ చరిత్ర, బ్రహ్మంగారి కాలజ్ఞానం కథ కాలక్షేపం నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి పాల్గొని కళాకారులకు శాలువాతో సత్కరించి నగదు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి గొప్ప సంఘ సంస్కర్త అని, గొప్ప గురువుగా, కాలజ్ఞాన రచయితగా అందరి నోట వింటున్నామన్నారు. ఎక్కడ ఏ వింత జరిగినా బ్రహ్మంగారు చెప్పిన కాలజ్ఞానంలో ఉన్నట్టే జరిగిందంటూ గుర్తు చేసుకుంటామన్నారు. బ్రహ్మంగారు చెప్పిన కాలజ్ఞానం అక్షర సత్యమని, ఎందరో గురువుగా, దైవంగా భావిస్తూ పూజిస్తున్నారన్నారు. విశ్వకర్మలే కాకుండా ప్రతి ఒక్కరు బ్రహ్మంగారి చరిత్ర తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఆయన చేసిన బోధనలు జీవితంలో పాటించి ప్రతి ఒక్కరు ఉన్నతంగా ఎదగాలన్నారు. అలాగే విశ్వకర్మలు సేవలు ఎనలేనివని, విశ్వకర్మలు లేనిది విశ్వం లేదని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వకర్మ సంఘం ఆర్‌అండ్‌ఆర్ కాలనీ ఎర్రవల్లి అధ్యక్షుడు గాంధారి లక్ష్మణాచారి, ఉపాధ్యక్షుడు కొక్కొండ కృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శి కొక్కొండ వెంకటేశ్‌చారి, ప్రచార కార్యదర్శి బానాల సత్యం, కోశాధికారి పిన్నోజి శ్రీనివాసచారి, కారోబార్ గాంధారి రవీంద్రచారి, మండల కమిటీ సభ్యులు ఎంకోజి నర్సింహాచారి, చెన్నోజి చందు, పిన్నోజి యాదగిరిచారి, దుర్శెట్టి భైరయ్య, పల్లెపహాడ్ మాజీ సర్పంచ్ శ్రీనివాసచారి, విశ్వకర్మ మనుమయ సంఘం గజ్వేల్ అధ్యక్షుడు గడియారం వెంకట్‌చారి, ప్రధాన కార్యదర్శి విఠల్‌చారి, కోశాధికారి అరునోజి లక్ష్మినర్సింహ్మాచారి, ఉపాధ్యక్షుడు గడియారం వెంకటేశంచారి, జిల్లా విశ్వకర్మ మనుమయ సంఘం ప్రధాన కార్యదర్శి గడియారం నాగరాజుచారి తద్దితరులు పాల్గొన్నారు.

వాలీబాల్ క్రీడలు ప్రారంభించిన విద్యాధికారి

శివ్వంపేట, అక్టోబర్12 ప్రభాతవార్త: పాఠశాల స్థాయి నుండే విద్యార్థులు క్రీడలపై శ్రద్ధ వహించాలని జిల్లా విద్యాధికారి రాధాకిషన్ అన్నారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో శివ్వంపేట మండలంలోని గోమారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహించిన బాలుర బాలికల అండర్-14, అండర్-17 వాలీబాల్ క్రీడా పోటీలను డీఈవో రాధాకిషన్ సర్వీస్ చేసి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా డీఈవో రాధాకిషన్ మాట్లాడుతూ ప్రతినిత్యం సాధన చేస్తూనే ఆటలను ఒక అలవాటుగా మార్చుకోవాలని, క్రీడలు మానసిక ఆరోగ్యంతో పాటు శారీరక ఆరోగ్యాన్ని కూడా అందిస్తాయని అన్నారు. క్రీడల్లో గెలుపొందితే విజయం వరించడమే కాకుండా క్రీడా కోటాలో ఉద్యోగం కూడా పొందవచ్చన్నారు. క్రీడా పోటీల్లో పాల్గొన్న విద్యార్థులందరికీ డీఈవో రాధాకిషన్ శుభాషిస్సులు తెలియజేశారు. అండర్-14, అండర్-17 విభాగాలలో 12 జట్లు తలపడ్డాయి. ఎస్‌జీఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ రమేష్ గంగాల, గోమారం జెడ్పీహెచ్ఎస్ హెచ్ఎం విజయలక్ష్మి, పీఈటీల సంఘం జిల్లా అధ్యక్షులు నాగరాజు, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు, టీఎన్జీవో జిల్లా కార్యదర్శి రాజుకుమార్, జిల్లా అథ్లెటిక్స్ సంఘం ప్రధాన కార్యదర్శి మధుసూదన్, ఫిజికల్ డైరెక్టర్లు కిషోర్‌కుమార్, చంద్రమోహన్, ఆంజనేయులు, సంగారెడ్డి జిల్లా పీఈటీల సంఘం ప్రధాన కార్యదర్శి కిష్టయ్య, పీఈటీలు మనోహర్, ప్రభాకర్, వినోద్, లక్ష్మణ్, రూపేందర్, రవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డీఈవో రాధాకిషన్

మెదక్ టార్గెట్‌గా..

కప్పల తక్కెళ్లు...ఊసరవెల్లి రాజకీయాలు
రోజుకో పార్టీ మారుతున్న నాయకులు
ఆయోమయంలో కార్యకర్తలు, ప్రజలు

పాపన్నపేట, అక్టోబరు 12, ప్రభాతవార్త:

నేటి రాజకీయాలు దిగజారిపోతున్నాయి. కన్నతల్లి లాంటి పార్టీల అభివృద్ధి కోసం కృషి చేయాల్సిన నాయకులు కాసులకు కక్కుర్తిపడి విలువలేని రాజకీయాలను చేస్తూ ప్రతి పక్షాలు ఇచ్చే నజరానాలకు (పారితోషికాలకు) ఆకర్షితులై పార్టీలోనే చలామణి అవుతూ ప్రతి పక్షలకు కొమ్ము కాస్తు వారి గెలుపు కోసం సహకరిసూనత నీచ రాజకీయాలు చేస్తున్నారు. అంతే కాకుండా పార్టీనే నమ్ముకున్న కార్యకర్తలను, పార్టీని నట్టింట ముంచే మోసాలకు పాల్పడడం సహజంగా మారింది. రైలు ఆక్సిడెంట్‌కు నైతిక బాధ్యత వహిస్తూ 1956లో కేంద్ర రైల్వే శాఖ మంత్రి పదవికి రాజీనామా చేసి నిర్వార్థ రాజకీయాలకు నిలువెత్తు సాక్షంగా నిలిచారు లాల్ బహదూర్ శాస్త్రి. నేడ ఎమ్మెల్యే టికెట్‌లు దొరకేదని ఒకరు, ఆర్థిక ప్రలోభాలకు లొంగి మరొకరు, స్వార్థ ప్రయోజనాల కొరకు కొందరు పార్టీలకు రాజీనామాలు చేసూనత ఊసర వెల్లిలా రంగులు మారుస్తున్నారు. రాత్రి ఒక పార్టీలో ఉండి తెల్లారే సరికి మరో పార్టీలోకి మారి కప్పల తక్కెళ్లను గుర్తుకు తెస్తున్నారు ఈనాటి నాయకులు, నాయకులు కప్పలు దాటుతుండటంతో కార్యకర్తలు, ప్రజలు అయోమయానికి

మాజీ ఎమ్మెల్యే పి శశిధరెడ్డితో మంతనాలు జరుపుతున్న మంత్రి హరీష్‌రావు

గురవుతున్నారు. మెదక్ అసెంబ్లి నియోజకవర్గంలో వారం రోజుల కాలంలో వందిలాది మంది పార్టీలు మారారు. ఇటీవల బిఆర్ఎస్‌లో ఓ మంత్రిపై సంచలన వ్యాఖ్యలు చేసిన ఆ పార్టీ ఎమ్మెల్యే మెతుకు సీమ రాజకీయాలను హీటెక్కించారు. దీంతో ఆ మనరతి స్వయంగా రంగంలోకి దిగి ఆ ఎమ్మెల్యే, అతని కుమారుడిని టార్గెట్ చేసి పావులు కదుపుతున్నారు. దీంతో మెదక్ రాజకీయాలు రోజుకో మలుపుతిరుగుతున్నాయి. ఒకే దెబ్బకు రెండు పిట్టలు పడాలన్న రీతిలో బిఆర్ఎస్ మంత్రి మంత్రాంగం రాజకీయ రణ తంత్రాలను గుర్తుకు తెస్తోంది. పాపన్నపేట మండలానికి చెందిన 5గురు ముఖ్య నాయకులతో ప్రగతి భవన్ వేదికగా ఆ మంత్రి రాజకీయ వ్యూహ రచన చేసినట్లు సమాచారం. బిఆర్ఎస్‌లో అసమ్మతి నాయకులుగా ఉన్న ఎంపిపి చందనా ప్రశాంత్‌రెడ్డి దంతపులను తమ దారిలోకి తెచ్చుకునేందుకు అన్ని ప్రయత్నాలు చేసి విఫలమయ్యారు. కాంగ్రెస్ నుంచి ఎంత మంది నాయకులనైనా తమ పార్టీలోకి తెచ్చుకునేందుకు అన్ని మార్గాలను ఉపయోగించుకుంటున్నారు. బిఆర్ఎస్‌లోని అసమ్మతి సర్పంచ్‌లు ఇతర పార్టీ వైపు ఆకర్షితులు కాకుండా మూసేందుకు వారి పెండింగ్ బిల్లులను ఆగమేఘాల మీద చెల్లింపులు చేయిస్తున్నారు. దీనికి తోడు ఆర్థిక ప్రలోభాలకు ఎర చూపుతున్నట్లు సమాచారం. ప్రభుత్వ పథకాలను జెట్ స్పీడ్‌తో మంజూరు చేయిస్తున్నారు. అదే స్థాయిలో ప్రత్యర్థి ఎమ్మెల్యే సైతం రెండు చోట్ల విజయం సాధించి అధికార పార్టీకి తన సత్తా చూపాలని ఉవ్విళ్లూరుతున్నారు. గతంలో టిడిపి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఈన అనుచరులుగా ఉన్న వారిని అక్కున చేర్చుకున్నారు. బిఆర్ఎస్ అసంతృప్తులను కూడగట్టుకుంటున్నారు. సామాజిక సేవా కార్యక్రమాలను అస్త్రాలుగా మలుచుకుంటున్నారు. యువతను తన సైన్యంగా మార్చుకుంటున్నారు. ఎలాగైనా రెండు నియోజక వర్గాల నుంచి విజయం సాధించి తనెంటో చూపాలన్న పట్టుదలతో ముందుకు సాగుతున్నారు.

కప్పల తక్కెళ్లు... మెతకు సీమ రాజకీయాలు

మెదక్ బిఆర్ఎస్ టికెట్ తన కుమారుడు రోహిత్‌రావుకు ఇవ్వకపోవడంతో ఆగ్రహించిన మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్‌రావు ఆ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. కాంగ్రెస్ పార్టీలో తనకు సముచిత గౌరవ దక్కలేదన్న నెపంతో ఆ పార్టీకి రాజీనామా చేసి శుక్రవారం రాష్ట్ర మంత్రి సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరేందుకు మాజీ ఎమ్మెల్యే శశిధర్‌రెడ్డి నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. మెదక్ శాసన సభ స్థానం నుంచి తనకు కాంగ్రెస్ టికెట్ దొరికే అవకాశాలు మృగ్యమవడంతో డిసిసి అధ్యక్ష పదవికి కంఠారెడ్డి తిరుపతిరెడ్డి రాజీనామా చేసి కారెక్కి ప్రయాణిస్తున్నారు. టి పిసిసి సభ్యత్వానికి, కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బిఆర్ఎస్‌లోకి జంప్ అయ్యారు మామిళ్ల ఆంజనేయులు. చిన్న శంకరంపేట మండల కాంగ్రెస్ పార్టీ పదవికి రాజీనామా చేసిన రమణ బిఆర్ఎస్‌లో చేరిపోయారు. చిన్న శంకరంపేట మండలం కొర్విపల్లి, మిర్జాపల్లి, శేరిపల్లి, దర్పల్లి ఎంపటిసి సభ్యులు జయమ్మ, సక్కుబాయి, సంతోష, రాణెమ్మలు కాంగ్రెస్ పార్టీకి రాజీనామాలు అందించి బిఆర్ఎస్‌లో చేరిపోయారు. రామాయంపేట, నిజాంపేట మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శాంరెడ్డి, లింగం గౌడ్‌లు, పార్టీకి రాజీనామా చేసి బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. నిజాంపేట జడ్పీటిసి సభ్యులు పల్లా విజయ్‌కుమార్ బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి బిజెపిలో చేరారు.

బతుకమ్మ అడుతున్న కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్ అతడి సతీమణి తదితరులు

జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలంటే
కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలి

విద్యార్థులకు జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్ సూచన

సిద్దిపేట అర్బన్, అక్టోబర్ 12, ప్రభాతవార్త : విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలంటే కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్ అన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని మెరిడియన్‌లో గురువారం బతుకమ్మ, దసరా సంబురాలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్ కుటుంబీకులతో కలిసి పాల్గొని బతుకమ్మ ఆడారు. అనంతరం అయన మాట్లాడుతూ ఇష్టపడి చదివితేనే జీవితంలో అనుకున్న స్థాయికి చేరుకోవచ్చని తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో జరుపుకొని పండుగ ప్రకృతిని పూజించే పండుగను రాష్ట్ర ప్రజలు జరుపుకోవడం అదృష్టంగా భావించాలన్నారు. పాఠశాల డైరెక్టర్లు దేవేందర్‌రెడ్డి, రాజావెంకటరెడ్డి, ప్రిన్సిపల్ రాజేందర్‌రెడ్డి, సౌజన్యలు మాట్లాడారు. అంతకు ముందు చెడుపై మంచి విజయం సాధిస్తుందనడానికి గుర్తుగా కలెక్టర్ చేతుల మీదుగా రావణాసుర దహనం చేశారు. రంగు రంగుల బతుకమ్మను పేర్చి అడి కోమటిచెరువులో నిమజ్జనం చేశారు. విద్యార్థులు చేసిన నృత్యా ప్రదర్శనలు చూపరులను అకట్టుకున్నాయి. 2022-23 సంవత్సరానికి గానూ పదో తరగతిలో 10 జీపీఎ సాధించి 26 మంది విద్యార్థులకు చెక్కులను అందజేశారు.

శ్రీవాణి టెక్నో స్కూల్‌లో..

జిల్లా కేంద్రంలోని భారత్‌నగర్‌లో గల శ్రీవాణి టెక్నో స్కూల్‌లో గురువారం బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి వివిధ రకాల పూలతో బతుకమ్మను పేర్చి కోలాటాలతో నృత్యా ర్యలు చేశారు. మున్సిపల్ చైర్మన్ కడవెర్గు మంజులారాజనర్సు, పాఠశాల కరస్పాండెంట్ సి.హెచ్. సత్యంలు మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు నిలవైన బతుకమ్మ పండుగ పైన అవగాహన కల్పించేందుకు బతుకమ్మ సంబరాలు నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి సంవత్సరం ఎంతో ఘనంగా బతకమ్మ పండుగను జరుపుకుంటామన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

హుస్నాబాద్‌లో సభాస్థలిని పరిశీలిస్తున్న శాసనసభ్యులు వొడితెల సతీష్‌కుమార్

15న ముఖ్యమంత్రి సభ

ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న ఎమ్మెల్యే సతీష్‌కుమార్

హుస్నాబాద్, అక్టోబరు12, ప్రభాతవార్త

ఈనెల 15న హుస్నాబాద్ పట్టణంలో ముఖ్యమంత్రి సభ సందర్భంగా గులాబీ సైన్యం పదఘట్టనలతో పట్టణం కదం తొక్కుతోంది. తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ హుస్నాబాద్ నుండి ఎన్నికల శంఖారావాన్ని పూరించనున్నారు.అత్యంత చారిత్రాత్మకంగా నిర్వహించనున్న ఈ సెంటిమెంట్‌సభకు ప్రజలను తరలించేందుకు జనసమీకరణను చేసేందుకు సతీష్‌కుమార్ సన్నాహాలు చేస్తున్నారు.ఇప్పటికే రాష్ట్రమంత్రి తన్నీరు హరీష్‌రావు,ప్రణాణికసంఘం ఉపాధ్యక్షులు బోయినిపల్లి వినోద్‌రావులు హుస్నాబాద్‌ను సందర్శించి సభ ఏర్పాటల్లపై చర్చించారు. ఈ నేపధ్యంలో మండలస్థాయిలో సమావేశాలు నిర్వహిస్తూ జనసమీకరణపై గట్టి ఏర్పాట్లను చేసేందుకు రంగం సిద్దం చేసుకున్నారు.

అందిరి దృష్టి హుస్నాబాద్‌పైనే ..

తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ రాష్ట్రంలోని తెలంగాణ భవన్‌లో బిఆర్ఎస్ అభ్యర్థులకు బిఫాంలను అందచేసిన అనంతరం హుస్నాబాద్‌కు చేరుకుని బహిరంగసభలో పాల్గొననున్నారు.కెసిఆర్‌కు పెద్ద ఎత్తున స్వాగతం పలికేందుకు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు సరవం సిద్దంగా ఉన్నాయి.డప్పుచప్పుళ్ళు, కోలాటాలు, బతుకమ్మలు, బోనాలు, నృత్యాలతో సాదరస్వాగతం పలకనున్నారు, యువత పెద్దఎత్తున కదిలివచ్చేలా ఏర్పాటు చేస్తున్నారు. ఈ ఏర్పాట్లు యువనాయకులు వొడితెల ఇంద్రనీల్ ఆధ్వర్యంలో చేస్తున్నారు.ఇందుకుగాను ఆయా గ్రామాలు,మండలాల నుండి బైక్‌ర్యాలీలు నిర్వహించేందుకు ఏర్పాట్లు సైతం చేసుకున్నట్లు సమాచార ం.

సభకు లక్షమందితో వ్యూహం..

కెసిఆర్ బహిరంగసభకు లక్షమందితో సభను పెద్దఎత్తున విజయవంతం చేయాలని బిఆర్ఎస్ భావిస్తోంది. ఈ మేరకు అలాంటి సన్నాహాలను చేస్తూ అలుపెరగకుండా శ్రమిస్తున్నారు. ఈ జనసమీకరణతో రానున్న ఎన్నికలలో సతీష్‌కుమార్ లక్షమే జారిటీ దిశగా నడువాలని అనుకుటండున్నట్లు బిఆర్ఎస్ వర్గాలు వెల్లడి చేస్తున్నాయి.

మావోయిస్టు హెచ్చరికలపై ఇంటెలిజెన్స్ ఆరా.!?

సిపిఐ మావోయిస్టు దృశ్యం (ఫైల్)

హుస్నాబాద్, అక్టోబరు12, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికల విషయంలో మావోయిస్టు పార్టీ హెచ్చరిస్తూ ప్రకటన చేసిన విషయంపై ఇంటలిజెన్స్ వర్గాలు ఆరా తీస్తున్నట్లు అందిన సమాచారం మేరకు తెలిసింది. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ ప్రాంతం నుండి గురువారం ప్రభాతవార్తలో ప్రచురితమైన కథనం మేరకు లోతుగా విశ్లేసిస్తున్నట్లు సమాచారం. ఈ నేపధ్యంలో మైదానప్రాంతమైన హుస్నాబాద్ ప్రాంతంలో గత కొన్నేళ్ళ క్రితం మావోయిస్టు కార్యకలాపాలు కొనసాగించిన ప్పటికి అనంతరం మైదానప్రాంతాల్లో మావోయిస్టు దళాలను ఎత్తివేసి దండకారణ్యంకు పరిమితమైన మావోయిస్టు కార్యకలాపాలు మళ్ళీ పునారావృతమయ్యాయా అనే దిశగా ఇంటలిజెన్స్ వర్గాలు పరశోధిస్తున్నాయి. ఈ దశలో హుస్నాబాద్ ప్రాంతంలో దళాల కదలికలు కనుమరుగైనప్పటికి స్లీపర్‌సెల్స్ అంతర్గతంగా కదలికలు ఉన్నాయా అని విచారణ చేస్తున్నట్లు సమాచారం.దరిమిలా ఈ మారు ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంతఛనీయ సంఘటనలు జరగకుండా పకడ్బంధీ చర్యలు తీసుకునేందుకు పోలీస్‌వర్గాలు వ్యూహం అనుసరిస్తున్నట్లు తెలిసింది.మావోయిస్టుదళాల కదలికలు కొనసాగిన పరిస్థితిలో మావోయిస్టు కార్యకలాపాలు కొనసాగించిన కాలంలో దళాల కదలికలకు ఎవరు సహకరించారు వారికి పట్టు ఉన్న మిలిటెంట్లు ఎవరనే విషయంపై సమగ్రంగా శోధిస్తున్నట్లు సమాచారం. ఈ మావోయిస్టు హెచ్చరికల నేపధ్యంలో హుస్నాబాద్ ప్రాంతంలో 1994 సార్వత్రిక ఎన్నికల ప్రచారం చేసుకుని తిరిగి వస్తున్న క్రమంలో అప్పటి హుస్నాబాద్ మండలం ప్రస్తుతం అక్కన్నపేట మండలంలోని అంతకపేట ప్రాంతంలో అప్పటి తెలుగుదేశం పార్టీ మిత్రపక్ష అభ్యర్థిగా రంగంలో దిగిన మాజీ శాసనసభ్యులు దేశిన చినమల్లయ్య వాహనాన్ని అడ్డగించి తగులపెట్టారు.ఆ ఎన్నికల్లో దేశిని చినమల్లయ్యతో పాటు కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థిగా అప్పటి దేశప్రధాని పాములపర్తి వెంకటనరసింహారావు(పివి)అల్లుడైన గుగ్గిళ్ళ వెంకటకిషన్‌రావుతో పాటు సిపిఐ రెబల్ అభ్యర్థిగా ప్రస్తుత సిపిఐ తెలంగాణ రాష్ట్ర మాజీ కార్యదర్శి చాడ వెంటరరెడ్డి బరిలో ఉన్నారు.అప్పటినుండి ఇప్పటివరకు మావోయిస్టుల నుండి ఏ ఎన్నికల సమయంలోనూ హెచ్చరికలు చేసినప్పటికి ఎలాంటి సంఘటనలకు పాల్పడిన దాఖలాలు మాత్రం లేవని చెప్పాలి.ప్రస్తుతం 2023 సార్వత్రిక ఎన్నికల సమయంలో సిపిఐ మావోయిస్టుపార్టీ ఈ ఎన్నికల అంశంపై ప్రజలను ఓట్లు బహిష్కరించాలని పిలుపునిచ్చిన నేపధ్యం చర్చనీయాంశంగా మారింది.ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్,కాంగ్రెస్,బజెపి పార్టీలు బరిలో నిలిచాయి. బిఆర్ఎస్ అభ్యర్థిగా వొడితెల సతీష్‌కుమార్,కాంగ్రెస్ అభ్యర్థిగా ఇంకా టికెట్లు ఖరారు కాకపోయినప్పటికి ఆ పార్టీలో ఇరువురు నేతలు పోటో పడుతున్నారు.ఇందులో మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్‌గౌడ్,మాజీ శాసనసభ్యులు అల్గిరెడ్డి ప్రవీణ్‌రెడ్డిలు ప్రయత్నాలు సాగిస్తున్నారు.అలాగే బిజెపి పార్టీలో సామాజిక సేవకులు,వృక్షప్రసాదదాత అయిన జన్నపురెడ్డి సురేందర్‌రెడ్డి,సామాజిక సేవకురాలు అయిన కర్ణకంటి మంజులారెడ్డి,బొమ్మ శ్రీరాంచక్రవర్తి,లక్కిరెడ్డి తిరుమల పోటీ పడుతున్నారు. ఈ దరిమిలా మావోయిస్టులు ప్రధానంగా రైతాంగం,కార్మికలోకం, విద్యార్థి విధానాలపై ఆదివాసీ సమస్యలతో పాటు మతమైనార్టీలు, ప్రజాస్వామికవాదులను చైన్యం కావాలంటూ ప్రస్తావిస్తూ ప్రకటన చేస్తూ ఈ బూటకపు ఎన్నికలను బహిష్కరించాలంటూ హెచ్చరికలు జారీ చేసింది.

రోజు వారి ఖర్చు వివరాలు రిజిష్టర్‌లో నమోదు చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రాజర్షిషా, పాల్గొన్న అధికారులు

రాజకీయ పార్టీల ప్రతినిధులకు కలెక్టర్ రాజర్షిషా సూచన

మెదక్ అర్బన్, అక్టోబర్12 ప్రభాతవార్త:

అభ్యర్థి ఖర్చుపై ఎన్నికల నియమావళి సెక్షన్ డీ లో స్పష్టంగా పేర్కొనడం జరిగిందని, ఈ మేరకు రోజు వారి ఖర్చు వివరాలు రిజిష్టర్‌లో నమోదు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాజర్షిషా రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు. గురువారం కలెక్టరేట్‌లోని వీడియో సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అదనపు కలెక్టర్లు రమేష్, వెంకటేశ్వర్లుతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షిషా మాట్లాడుతూ అభ్యర్థి చేసిన ఖర్చును లెక్కలో చూపాలన్నారు. వివిధ సెక్షన్‌ల క్రింద ఏమేమి ఖర్చు చేస్తే ఎలా లెక్కిస్తారో కలెక్టర్ వారికి వివరించారు. సభలు, ర్యాలీలు, సమావేశాలకు మందుస్తుగా పోలీసుల అనుమతి పొందాలని, ఫస్ట్ ఇన్ ఫస్ట్ అవుట్ పద్ధతిన అనుమతి ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రకటనలు, కరపత్రాలు, పోస్టర్ల ముద్రణకు సంబంధించి అనుమతి పొందాలని, ముద్రణా సంస్థలు ఎన్ని ప్రతుల్లో ముద్రించారో, ప్రింటర్ పేరు, మొబైల్ నెంబర్ పొందుపరచాలన్నారు. వాహనాల వినియోగంపై అనుమతి పొందాలన్నారు. అభ్యర్థి నామినేషన్ సందర్భంగా దాఖలు చేసి ఫార్మ్-26 అఫిడవిట్‌లో తప్పనిసరిగా అన్ని అంశాలు పూరించాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా వ్యయ నియంత్రణకు సంబంధించిన బుక్‌లెట్‌తో పాటు షామియానా, కుర్చీలు, బల్లలు, మైకు, బ్యానర్లు, ప్లెక్సీలు, భోజనం, హోటల్ రూమ్స్, వాహనాల అద్దె తదతర వాటికి సంబంధించి నిర్ధారించిన రేట్ కార్డు ప్రతులను అందజేస్తూ అట్టి ధరలపై రాజకీయ పార్టీల ప్రతినిధులు అభిప్రాయాలను తీసుకున్నారు. అదేవిధంగా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా, రేడియోలలో ప్రక

అంబేద్కర్‌నగర్‌లో పర్యటిస్తున్న బిఆర్ఎస్ అభ్యర్థి లాస్యనందిత

బిఆర్ఎస్‌కు ఓటేయండి : లాస్యనందిత

బేగంపేట అక్టోబరు 12, ప్రభాతవార్త : బడుగు, బలహీన వర్గాలకు భరోసా ఇస్తున్న బీఆర్ఎస్‌కు ఓటేయాలని కంటోన్మెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి లాస్యనందిత కోరారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గం పరిధిలోని వార్డు 3 బాలంరాయి అంబేద్కర్ నగర్‌లో లాస్యనందిత పర్యటించారు. బోర్డు మాజీ సభ్యురాలు అనితాప్రభాకర్‌తో కలిసి ఆమె నిర్వహించిన పాదయాత్రకు మంచి స్పందన లభించింది. మొదటగా శీతల పోచమ్మ ఆలయంలో పూజల అనంతరం అంబేద్కర్‌నగర్‌లో ఆమె పాదయాత్ర నిర్వహించారు.ఈ సందర్భంగా అంబేద్కర్‌నగర్ ప్రశిడెంట్‌గా ప్రశాంత్ ప్రమాణ స్వీకారం చేసారు. అనంతరం పాదయాత్ర చేసి ఇంటింటికి తిరిగి బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరించారు.మరోసారి బీఆర్ఎస్ పార్టీకి ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ పాదయాత్రలో బీఆర్ఎస్ నాయకురాలు నివేదిత, సీనియర్ నాయకులు సాయికిరణ్,గజ్జెల గోపాల్, ప్రశాంత్, మహేష్, సంతోష్, శంకర్, మధుకర్, మురళియాదవ్, నిత్యానంద్, త్యాగరాజు పాల్గొన్నారు.

బిసిలకు రాజ్యాధికారం సాధించిపెట్టడటమే లక్ష్యం

మాట్లాడుతున్న అనిల్‌కుమార్

సైఫాబాద్, అక్టోబరు 12 ప్రభాతవార్త: బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారం సాధించి పెట్టడమే లక్ష్యమని ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ మహాసేన ప్రకటించింది.ఈసారి రాష్ట్రంలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో తాము మద్దతు ఇచ్చిన పార్టీయే అధికారంలోకి వస్తుందని మహాసేన జాతీయ కమిటీ స్పష్టం చేసింది. గురువారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మహాసేన జాతీయ అధ్యక్షుడు కొంగర అనిల్ కుమార్, తెలంగాణ, ఆ ంధ్రప్రదేశ్ రాష్ట్రాల చైర్మన్ రాంబాబు, నాయకులు బి.రఘు, ఉదయ్‌కుమార్, బెల్లం మాధవి మాట్లాడుతూ రాష్ట్రంలోని 33 జిల్లాల్లో తమ సంస్థ విస్తరించిందని, 119 నియోజక వర్గాల్లో తమ ప్రభావం చూపిస్తామని హెచ్చరించారు. అన్ని నియోజకవర్గాల్లో తమ కమిటీలు బలోపేతంగా ఉన్నాయని, చాపకింద నీరులా విస్తరించాయని, అన్ని నియోజకవర్గాల్లోని ప్రజలు అభిప్రాయాలను తెలుసుకుని ఏ పార్టీకి మద్దతు ఇవ్వాలనే అంశంపై రెండుమూడు రోజుల్లో కోర్ కమిటీ సమావేశమై తమ మద్దతు ఏపార్టీకి ఇవ్వాలో తెలియజేస్తామన్నారు. ఈ సమావేశంలో అంజలి, గాదిపాక అనిల్ తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ డివిజన్ కార్యకర్తల సమావేశం

మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్

ఫిల్మ్‌నగర్, అక్టోబర్ 12, ప్రభాతవార్త : జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ ఆధ్వర్యంలో బుధవారం జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఎర్రగడ్డ డివిజన్ బూత్ కమిటీ సమావేశం జూబ్లీహిల్స్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోపినాథ్ మాట్లాడుతూ సిఎం కెసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ప్రతి ఇంటికి అందాయన్నారు. బిఆర్ఎస్‌కు జూబ్లీహిల్స్ నియోజకవర్గం కంచుకోట అని ప్రశంసించారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళ నిర్మాణం, శాశ్వత నీటి సమస్య కోసం వైపులైన్లు, పేద ప్రజల కోసం మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్, దళితుల కోసం దళితబంధు, బీసీ బంధు, మైనార్టీ బంధు, షాదీముబారక్ కళ్యాణలక్ష్మీ వంటి పథకాలను ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రవేశపెట్టారని మాగంటి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సంజీవ, గంట మల్లేష్, సర్ధార్, రూపేష్, శ్రీకాంత్, శ్రవణ్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్ర విద్యాలయ పాఠశాలలో బతుకమ్మ వేడుకలు

బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న విద్యార్థినీలు

గన్‌ఫౌండ్రి, అక్టోబర్ 12 ప్రభాతవార్త: తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు పరిరక్షించే విధంగా బతుకమ్మ ఉత్సవాలను నాంపల్లి, కట్టెలమండిలోని ఆంధ్ర విద్యాలయ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. గురువారం పరీక్షలు పూర్తి కావడంతో ఆంధ్రవిద్యాలయ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు, ఉపాద్యాయులు కలిసి బతుకమ్మ సంబురాల్లో పాల్గొన్నారు. విద్యార్థినులు పూలతో బతుకమ్మలను తయారు చేసి పాఠశాలకు తీసుకుని వచ్చారు. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మ ఉయ్యాలా అంటూ విద్యార్థినీలు,ఉపాధా ్యయులు ఆడిపాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మంజుల, హేమ, ప్రమీల,సునీత, జ్యోతి, ప్రియ పాల్గొన్నారు.

సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ:ఎమ్మెల్యే

చిక్కడపల్లి, అక్టోబరు 12 ప్రభాతవార్త: సంస్కృతి సంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రతీకలుగా నిలుస్తాయని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. గురువారం చిక్కడపల్లిలోని సెయింట్ ఆడమ్స్ స్కూల్స్‌లో సెయింట్ ఆడమ్స్ హైస్కూల్ అధినేత డాక్టర్ ఎన్.శ్రావణ్‌కుమార్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబురాలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే ముఠాగోపాల్ హాజరై విద్యార్థినులతో కలిసి బతుకమ్మ ఆటపాటలతోపాటు కోలాటం ఆడారు. సంస్కృతి, సంప్రదాయాలకు బతుకమ్మ పండుగలు నిలుస్తాయన్నారు. స్కూల్ ప్రిన్సిపాలన డాక్టర్ శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ మన సంస్కృతిని, సంప్రదాయాలను విద్యార్థులకు తెలియజేసే ఉద్దేశ్యంతో ప్రతి సంవత్సరం బతుకమ్మ సంబురాలను ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పెద్దసంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

సంబురాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ముఠా గోపాల్, డాక్టర్ శ్రావణ్‌కుమార్

వాయిస్ ఆఫ్ కళావేదిక 2023 అవార్డుల ప్రదానోత్సవం

రవీంద్రభారతి, అక్టోబరు 12 ప్రభాతవార్త : సమైక్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సాహిత్య, సాంస్కృతిక, తెలుగు సినీరంగానికి ఎనలేని సేవలందించి యువతను ప్రోత్సహించిన మహోన్నత వ్యక్తిత్వం ఆర్.వి.రమణమూర్తి అతిథులు కొనియాడారు. తండ్రి వారసత్వాన్ని కొనసాగిస్తున్న కుమార్తె భువన వర్ధమాన కళాకారులను ప్రోత్సహిస్తూ కళాసేవకు అంకితమవ్వడం అభినందనీయమని, ఆయన పేరున ప్రతిష్టాత్మక పురస్కారాన్ని నెలకొల్పి కళారంగాల దిగ్గజాలకు ప్రతీయేటా అందించాలని అదే ఆయనకిచ్చే నిజమైన నివాళని అభిప్రాయపడ్డారు. తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతికశాఖ, ప్రముఖ సంస్థ కళావేదిక సంయుక్త ఆధ్వర్యంలో సమైక్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కల్చరల్ కౌన్సిల్ పూర్వ చైర్మన్, సినీనిర్మాత, కళావేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు ఆర్.వి.రమణమూర్తి స్మరించుకొంటూ అతని కుమార్తె, కళావేదిక కార్యదర్శి ఆర్.భువన నిర్వహణలో రవీంద్ర భారతిలోని సమావేశ మందిరంలో రెండురోజుల పాటు జరిగిన ద వాయిస్ ఆఫ్ కళావేదిక సింగింగ్

దుండ్ర కుమారస్వామి, శిష్యులను సత్కరిస్తున్న కృష్ణమోహన్‌రావు తదితరులు

ఛాలెంజ్ పోటీలు నేటితో విజయవంతంగా ముగిశాయి. ఆర్.వి.రమణమూర్తి నిర్మించిన అభినందన, నీరాజనం, సాయిమహిమ సినిమాల్లోని పాటల ఆలాపనలో జరిగిన ఈ పోటీల్లో మొత్తం 200 మంది గాయనీగాయకులు ఉత్సాహంతో పాల్గొని ఆహుతులకు, న్యాయనిర్ణేతలకు వీనులవిందుచేసి ఆయా సినిమాల సన్నివేశాలను కళ్లముందు కదలాడినట్లు దిగ్భ్రాంతికి గురిచేసి ప్రతిభను చాటుకున్నారు. సింగింగ్ ఛాలెంజ్‌లో పాల్గొన్న గాయకులను, వారి గురువులను ఘనంగా సత్కరించారు.

సమస్యలు తెలుసుకుంటున్న బిఆర్ఎస్ అభ్యర్థి లాస్య నందిత తదితరులు

ఎన్నికల్లో బిఆర్ఎస్‌ను గెలిపించాలి : లాస్య సాయన్న

కంటోన్మెంట్,అక్టోబర్ 12 ప్రభాతవార్త: సిఎం కేసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశంలోనే ఆదర్శంగా నిలిచాయని కంటోన్మెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి లాస్య సాయన్న తెలిపారు. గురువారం 6వ వార్డులోని జవహర్ రైల్ కాలనీ, జూపిటర్ కాలనీ ప్రాంతాల్లో పర్యటించి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ ఎన్నికల్లో బిఆర్ఎస్‌ను గెలిపించేందుకు కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ సభ్యుడు పాండు యాదవ్, కాలనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

అద్భుతంగా సాగిన సాలూరు-అక్కినేని గానవిభావరి

చిక్కడపల్లి, అక్టోబరు 12 ప్రభాతవార్త: శోభా కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రసాలూరు సాలూరి జయంతి, అక్కినేని శతజయంతి ఉత్సవ సంబరాలు కార్యక్రమం చిక్కడపల్లి శ్రీత్యాగరాయ గానసభలోని కళాసుబ్బారావు కళావేదికలో నిర్వాహక సంస్థ అధినేత్రి, ప్రముఖ గాయనీ, వ్యాఖ్యాత్రి శోభారాణి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా 'పాట పాడుమా కృష్ణా పలుకు తేనెలొలుకునటుల' పేరుతో సాలూరు-అక్కినేని పాటలను శోభారాణి సమర్పణలో గాయనీగాయకులు శ్రీకాంత్, వెంకటరావు, చంద్రశేఖర్, రవికుమార్, రాజేంద్రప్రసాద్, మల్లాది శ్రీనివాస్, దుర్గాసౌజన్య, శ్యామల, ఉషశ్రీ, లక్ష్మి, లలిత, జలజ, కృష్ణజ్యోత్స్న, వసుధశ్రీ తదితరులు అద్భుతంగా గానం చేశారు. కార్యక్రమానికి కరవొకె సహకారాన్ని నిర్మాత సురేశ్ అందించారు.

దేశంలో మూలవాసులు అన్నిరంగాల్లో సమాన అవకాశాలను కోల్పోతున్నారు
-భారత్‌ముక్తిమోర్చ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రొఫెసర్ విలాస్ కరత్

మాట్లాడుతున్న విలాస్ కరత్

చిక్కడపల్లి, అక్టోబరు 12 ప్రభాతవార్త: దేశంలో మూలవాసులు అన్నిరంగాల్లో సమాన అవకాశాలను కోల్పోతున్నారని భారత్‌ముక్తిమోర్చ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రొఫెసర్ విలాస్ కరత్ ఆవేదన వ్యక్తం చేశారు. ఫలితంగా అన్నిరంగాలోన్న తీవ్రమైన వెనుకబాటు తనానికి గురవుతున్నారని అన్నారు. బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో భారత్‌ముక్తిమోర్చ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో డిఎన్ఎ-2021 డియాక్సిరిబోన్యూక్లిక్ ఆసిడ్ అంశంపై సదస్సు జరిగింది. ప్రొఫెసర్ విలాస్ కరత్ మాట్లాడుతూ దేశంలో అగ్రవర్ణాలుగా చెలమాణి అవుతూ రాజకీయ, సామాజిక రంగాలను తమ గుత్తాదిపత్యంలోకి తీసుకున్న బ్రాహ్మణులు యురేషియా దేశానికి చెందిన సంతతివారని, 4500 ఏళ్లనాటి ఓ మహిళ పార్థివ దేహానికి చెందిన ఎముకలను 30దేశాలకు చెందిన పరిశోధకులు పరిశోధనలు సాగించారని, హరియాణలో జరిగిన ఈ పరిశోధనలో బ్రాహ్మణులు యురేషియా దేశానికి చెందినవారని తేల్చినట్లు వివరించారు. ఈ నివేదికను బహిర్గతం కాకుండా కేంద్రం అడ్డుపడుతోందన్నారు. దేశంలోని బ్రాహ్మణవర్గం 67.43 కులాలను సృష్టించి, ప్రజలకు కుల,మతాల మధ్య చిచ్చు పెడుతోందని, ఈ కులాలను నాలుగువర్గాలుగా విభజించి లబ్ధిపొందుతున్నారని, ఈ కారణాలతో ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన వారంతా నష్టపోతున్నారన్నారు. సమావేశంలో గిరిజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు దాస్‌రామ్‌నాయక్, ముక్తిమోర్చ జాతీయ ప్రతినిధి వలిగి ప్రభాకర్, డాక్టర్ రఫి, డాక్టర్ రఫీ, డాక్టర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

షేక్‌పేట్ డివిజన్‌లో జూటూరు కీర్తిరెడ్డి పాదయాత్ర..

స్థానికులతో మాట్లాడుతున్న జూటూరు కీర్తిరెడ్డి

ఫిల్మ్‌నగర్, అక్టోబర్ 12, ప్రభాతవార్త : జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని షేక్‌పేట్ డివిజన్‌లో భారతీయ జనతా పార్టీ నాయకులతో కలిసి బుధవారం హైదరాబాద్ సెంట్రల్ జిల్లా ఉపాధ్యక్షురాలు జూటూరు కీర్తిరెడ్డి గడప గడపకు తిరుగుతూ పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా బీజెపి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. తెలంగాణలో కుటుంబ పాలనకు స్వస్తి పలకాలనీ, రాబోయే ఎన్నికల్లో కమలం గుర్తుకు ఓటేయాలని, బీజెపి ప్రభుత్వం ఏర్పాటుకు సహకరించాలని జూటూరు కీర్తిరెడ్డి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీజెపి షేక్‌పేట్ డివిజన్ నాయకులు శివకుమార్, వినాయక్ రాజ్, అరుణ్ కుమార్, సుమలత, శంకర్, శ్రీనివాస్, కార్యకర్తలు పాల్గొన్నారు.

పోలీసుల సేవలు అభినందనీయం

పద్మశాలికాలనీ వాసులు

ధర్నాచౌక్, అక్టోబర్ 12, ప్రభాతవార్త: పోలీసులు ప్రజల రక్షణ కోసం చేస్తున్న సేవలు అభినందనీయమని పద్మశాలి కాలనీ వాసులు కొనియాడారు. గురువారం ముషీరాబాద్ పోలీస్‌స్టేషన్‌లో సీఐ జహంగీర్ యాదవ్‌ను వారు ఘనంగా సత్కరించారు. ఇటీవల ఒక చిన్న బాబుని అతి కిరాతకంగా హత్య చేసి, హత్యను ప్రమాదంగా సృష్టించే ప్రయత్నం చేసినప్పటికీ, సీఐ నేతృత్వంలో ముషీరాబాద్ పోలీసులు చాకచక్యంగా అది ప్రమాదం కాదు, హత్యేనని ఋజువుచేసి, నేరస్థునికి యావజ్జీవ కఠిన కారగార శిక్ష పడటం, అదే విధంగా ఒక బాలికపై అత్యాచార ప్రయత్నం చేసిన కామాంధుడిని పట్టుకుని, మూడు సంవత్సరాల శిక్ష పడటంలో కీలకపాత్ర పోషించిన సీఐని వారు అభినందించారు. ఇటీవల ముషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా పోలీసులు చర్యలు తీసుకోవటం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు సుందర్ పటేల్, ప్రధాన కార్యదర్శి ఆర్.ఆంజనేయులు పాల్గొన్నారు.

నార్సింగి మున్సిపల్ కమిషనర్ సురేందర్‌రెడ్డికి వినతిపత్రం ఇస్తున్న కార్మికులు, కౌన్సిలర్లు

స్వచ్ఛ ఆటో కార్మికులకు న్యాయం చేయాలి

నార్సింగి, అక్టోబర్ 12 ప్రభాతవార్త : దశాబ్దం కాలం నుంచి చెత్త ఎత్తుతున్న కార్మికులకు న్యాయం చేయాలని కోరుతూ గురువారం చెత్త ఆటో కార్మికులు, కోకాపేట కౌన్సిలర్లు జి.శివారెడ్డి, విజయ్‌బాబులు నార్సింగి మున్సిపల్ కమీషనర్ సురేందర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 15.సంవత్సరాల నుంచి చెత్త కార్మికులు ఇంటింటికి తిరిగి రిక్షాల ద్వారా చెత్తను సేకరించి, డంపింగ్ యార్డుకు తరలించారని, ఇప్పుడు గేటెడ్ కమ్యూనిటీలలో పాత వారికి కాకుండా కొత్త వారికి చెత్త ఎత్తేందుకు అవకాశం కల్పించడం తగదన్నారు. గేటెడ్ కమ్యూనిటీలలో టెండర్ల ద్వారా చెత్త సేకరణ ఆటోలను నియమించాలన్న ప్రక్రియను వెంటనే ఉపసంహరించుకొని, పాత చెత్త కార్మికుల చేతనే చెత్తను ఎత్తించి వారికి న్యాయం చేయాలని కమీషనర్‌ను కోరినట్లు వివరించారు. వీరిచ్చిన వినతిపత్రంను స్వీకరించిన కమీషనర్ స్పందిస్తూ ఈ విషయంను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని, మీకు న్యాయం జరిగేలా నావంతు కృషి చేస్తానని కమీషనర్ హామీనిచ్చారని నాయకులు, కార్మికులు తెలిపారు.

విద్యార్థులు ఆర్థిక క్రమ-శిక్షణను అలవర్చుకోవాలి : రమణకుమార్

చిక్కడపల్లి, అక్టోబరు 12 ప్రభాతవార్త: విద్యార్థులు ఆర్థిక క్రమశిక్షణను అలవర్చుకోవడంతోపాటు మేలకువలను నేర్చుకోవాలని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విద్యాసంస్థల సంయుక్త కార్యదర్శి పి.వి.రమణకుమార్ సూచించారు. బుధవారం బాగ్‌లింగంపల్లి డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కళాశాలలోని సెమినార్‌లో 'పవర్ హవర్' అంశంపై ప్యానల్ డిస్కషన్ కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం పివి.రమణకుమార్ మాట్లాడారు. ప్యానల్ డిస్కషన్‌వల్ల మేనేజ్‌మెంట్ విద్యార్థులకు భవిష్యత్తులో ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఐసిఐసిఐ ఎపి అండ్ టిఎస్ సెక్యురిటీ హెడ్ రోహిత్ గాడ్యూన్, బ్రాంచ్ హెడ్ పామాంజనేయులు, రీజనల్ మేనేజర్ లాహిత్యాలు ప్యానల్ డిస్కషన్‌లో సెక్యురిటీస్, స్టాక్, డిమ్యాట్ అకౌంట్స్, మ్యూచువల్ ఫండ్స్, ఎస్ఐపీ పెట్టుబడులు ఏ విధంగా పెట్టాలి, మధుపరులకు తక్కువ వ్యవధిలో ఎక్కువ లాభాలు ఎలా చేకూరాలన్న అంశంపై వివరాణత్మకంగా తమ అనుభవాలను వివరించారు. అనంతరం విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు సమాధానలిచ్చారు. కళాశాల ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ అధికారి చాగంటి శ్రీనివాస్, మేనేజ్‌మెంట్ కళాశాల ప్రిన్సిపాలన డాక్టర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీటిని అందించేందుకు కృషి : కౌన్సిలర్

నార్సింగి, అక్టోబర్ 12 ప్రభాతవార్త : కోకాపేట్‌లోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీటిని అందించేందుకు కృషి చేస్తున్నానని కౌన్సిలర్ గంగిడి శివకుమార్ పేర్కొన్నారు. గురువారం పాఠశాలలో ఆర్ఓ ప్లాంట్ ఏర్పాటు కోసం రూ.20 వేల చెక్కును ఆయన అందజేశారు. ఈ సందర్భంగా శివారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో పేద విద్యార్థులే చదువుకుంటున్నారని, అలాంటివారికి సమాజంలో ఆర్థికంగా స్థిరపడ్డవాళ్లు చేయూతనివ్వాల్సిన అవసరం ఉందన్నారు. నోటు పుస్తకాలు, స్కూల్ బ్యాగ్‌లు, కంపాస్‌లు, షూస్‌లు అందించేందుకు ముందుకు రావాలన్నారు. పాఠశాలలో విద్యార్థులకు ఆర్ఓ ప్లాంట్ ద్వారా స్వచ్ఛమైన మంచినీటిని అందించాలన్న నా సంకల్పానికి కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ఫౌండేషన్ ప్రతినిధులు కలిసి రావడం సంతోషంగా ఉందని శివారెడ్డి తెలిపారు. కౌన్సిలర్ శివారెడ్డి ఆర్థిక సహాయం పట్ల పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

భువన విజయం పాఠశాల సిబ్బందికి ఆర్థిక చేయూత..

కెపిహెచ్‌బి కాలనీ, అక్టోబర్ 12, ప్రభాతవార్త : కెపిహెచ్‌బి కాలనీలోని భువన విజయం పాఠశాల సిబ్బందికి శ్రీరంగం ఫౌండేషన్ ఆర్థిక చేయూత అందించింది. కూకట్‌పల్లి నియోజకవర్గం కెపిహెచ్‌బి కాలనీలోని భువన విజయం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మీనా రాజకుమారి గతంలో ఇద్దరు ఉపాధ్యాయులకు, పాఠశాలలోని తరగతి గదులు శుభ్రం చేసే వ్యక్తికి వేతనాన్ని ఇవ్వమని శ్రీరంగం ఫౌండేషన్ చైర్మన్ డా.సత్యంశ్రీరంగంని కోరగా శ్రీరంగం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇచ్చిన మాట ప్రకారం సెప్టెంబర్ నెల వేతనాన్ని కూడా శ్రీరంగం ఫౌండేషన్ కో చైర్మన్ ఇందుమతి శ్రీరంగం చేతుల మీదుగా పాఠశాలలో గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీరంగం ఫౌండేషన్ సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సుబ్రమణ్య స్వామి ఆలయ ఈఓగా అరుణకుమారి

ఈఓను సన్మానిస్తున్న ఆలయ పాలక మండలి చైర్మన్ సంతోష్‌యాదవ్

కంటోన్మెంట్,అక్టోబర్ 12 ప్రభాతవార్త: వెస్ట్ మారేడ్‌పల్లిలో ప్రసిద్ధిగాంచిన శ్రీ సుబ్రమణ్య స్వామి దేవాలయం ఆలయ ఈఓగా యు.అరుణ కుమారి గురువారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు అలయ చైర్మన్ సి.సంతోష్ యాదవ్, ధర్మకర్తలు పద్మజా, వేణుచారి, చొల్లేటి రమేశ్, గుజ్జ నాగేందర్ యాదవ్, నరి ్సంహ్మ, భాస్కర్‌లు పాల్గొని ఆలయ ఈఓకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువతో ఘనంగా సత్కరించారు.

బతుకమ్మ ఉత్సవాలు ఘనంగా జరుపుకోవాలి:

కార్పొరేటర్ కొంతం దీపిక

అడ్డగుట్ట, అక్టోబర్ 12 ప్రభాతవార్త: దేవీ శరన్నవరాత్రి ఉత్ ్సవాలను పురస్కరించుకొని మహిళలు బతుకమ్మ ఉత్ ్సవాలను ఘనంగా జరుపుకోవాలని మోండా డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక సూచించారు. గురువారం ఆమె డివిజన్‌లోని పలు కాలనీలో ్ల పర్యటించి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. బస్తీల్లో రోడ్డు ప్యాచ్ వర్కులను చేపట్టాలని, వీధి దీపాలు సక్రమంగా వెలిగేటట్లు చర్యలు తీసుకోవాలని అధికారులకు

మహిళలతో సమావేశమైన కార్పొరేటర్ కొంతం దీపిక

రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన శ్రీగణేష్ తదితరులు

కాంగ్రెస్ పార్టీలో చేరిన కంటోన్మెంట్ నేత శ్రీగణేష్

కంటోన్మెంట్,అక్ ్టబర్ 12 ప్రభాతవార్త: కంటోన్మెంట్ నియోజకవర ్గంలో మంచి పట్టు సాధించిన ప్రజా నాయకుడు, ఎన్.శ్రీగణేష్ గురువారం టీపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. గత 15 సంవత ్సరాల నుంచి కంటోన్మెంట్ నియోజకవర్గంలో ఎస్.జి.ఎఫ్. సంస్థ పేరుతో అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నాడు. బిఆర్ఎస్ నుంచి టికెట్ ఆశించిన శ్రీగణేష్‌కు కంటోన్మెంట్ అసెంబ్లీ టికెట్ ఖరారు కాకపోవడంతో కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు వారు ఆయన తెలిపారు.

తెలంగాణ పొలిటికల్ ఫ్రంట్ ఆవిర్భావం

సైఫాబాద్, అక్టోబరు 12 ప్రభాతవార్త: రాష్ట్రంలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ఐక్యంగా పోటి చేసేందుకు పది రాజకీయ పార్టీలు కలిసి 'తెలంగాణ పొలిటికల్ ఫ్రంట్' ఆవిర్భావం జరిగింది. ఈ ఎన్నికల్లో సమైక్యాంధ్ర పార్టీ, ఆదార్‌పార్టీ ఇతర పార్టీలతో కలిసి వచ్చే ఎన్నికల్లో 50 అసెంబ్లీ నియోజకవర్గాలో పోటీ చేస్తున్నామని సమైక్యాంధ్ర పార్టీ జాతీయ అధ్యక్షుడు గొంటి కుమార్‌చౌదరియాదవ్ తెలిపారు. తమ ఫ్రంట్ ఎన్నికల గుర్తు 'రోటి మేకర్' అని త్వరలో పోటీ చేసే 50 మంది అభ్యర్థుల పేర్లును ప్రకటిస్తామన్నారు.

బాలానందంట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతిభాపాటల పోటీలు

చిక్కడపల్లి, అక్టోబరు 12 ప్రభాతవార్త: బాలానందంట్రస్ట్ ఆధ్వర్యంలో 84వ వార్షికోత్సవం సందర్భంగా నవంబరు 5వ తేదీ నుంచి డిసెంబరు 25వ తేదీ వరకు జంటనగరాల బాలబాలికలకు వివిధ అంశాలపై ప్రతిభాపాటల పోటలు నిర్వహిస్తున్నట్లు ట్రస్ట్ వివరించింది. నారాయణగూడలోని ట్రస్ట్ ఆవరణలో జరిగే ఈ కార్యక్రమాలకు సంబంధించి ఇతర వివరాలకు 04027561443 ద్వారా ఇతర వివరాలు పొందవచ్చన్నారు. నర్సరీ నుంచి 9వ తరగతి చదువుతున్న బాలబాలికలు ఈ పోటీలలో పాల్గొనడానికి అర్హులు అని అన్నారు. విచిత్రవేషధారణ, నీతిపద్యాలు, భక్తి గీతాలు, లలిత గీతాలు, సినిమా పాటలు, కర్ణాటక సంగీతం, రామదాసు కీర్తనలు, అన్నమాచార్య కీర్తనలు, చిత్రలేఖనం, కూచిపూడి నృత్యం తదితర అంశాలలో పోటీలుంటాయన్నారు. పోటీలలో గెలుపొందినవారికి 2024 ఫిబ్రవరిలో జరిగే బాలానందం వార్షికోత్సవంలో బహుమతులు అందజేస్తారు.

విద్యార్థులకు బూట్లు పంపిణీ

బేగంపేట అక్టోబరు 12,ప్రభాతవార్త : రాంగోపాల్‌పేట డివిజన్ పరిధిలోని నల్లగుట్ట ప్రభుత్వ ప్రాథమిక డిజిటల్ పాఠశాల అభివృద్ధికి దాతలు చేస్తున్న సహకారాన్ని ఎప్పటికీ మరచిపోలేమని ప్రధానోపాధ్యాయులు చిన్నాబత్తిని శౌరి అన్నారు. గురువారం పాఠశాలలో సనాతన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మేనేజింగ్ ట్రస్టీ ఎస్వీ సుబ్రమణ్యం సతీమణి పద్మశ్రీ సంస్మరణార్థం 350మంది విద్యార్థులకు ఉచితంగా బూట్లను పంపిణీ చేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో మంచు కొండ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు డిజిటల్ తరగతి గదులు,ఫర్నీచర్,పుస్తకాలు తదితర సామాగ్రి అందించి ఎంతో సహకరించారని ఈ సందర్భంగా గుర్తు చేసారు. ఇప్పుడు సనాతన్ ట్రస్

నేడు పిఆర్‌టియు జిల్లాశాఖ సర్వసభ్య సమావేశం

సిద్ధిపేట రూరల్, అక్టోబర్ 12, ప్రభాతవార్త :

పిఆర్‌టియు జిల్లా శాఖ సర్వసభ్య సమావేశం ఈనెల 13న ఉదయం 10 గంటలకు జిల్లా కేంద్రంలోని కొండాభూదేవి గార్డెన్‌లో నిర్వహించడం జరుగుతుందని జిల్లా అధ్యక్షులు అదరాసుపల్లి శశిధర్‌శర్మ, ప్రధాన కార్యదర్శి మల్లుగారి ఇంద్రసేనారెడ్డిలు తెలిపారు. గురువారం వారు విలేకరులతో మాట్లాడారు. సమావేశానికి ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి, రాష్ట్ర శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పింగిలి శ్రీపాల్‌రెడ్డి, బీరెల్లి కమలాకర్‌రావుల హాజరవుతున్నట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులతో పాటు రాష్ట్ర బాధ్యులు, ప్రాథమిక సభ్యులు సర్వసభ్య సమావేశానికి హాజరుకావాలన్నారు. పదోన్నతులు బదిలీలు తదితర అంశాలపై జిల్లా శాఖ తీర్మాణాలు చేస్తుందన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

మిరుదొడ్డి, అక్టోబర్ 12, ప్రభాతవార్త :

అక్బర్‌పేట-భూంపల్లి మండల పరిధిలోని రుద్రారం గ్రామానికి చెందిన కుమార్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా గురువారం బాధిత కుటుంబాన్ని ఉప సర్పంచ్ గురక పరుశరాములు పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ బాధితకుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. ప్రభుత్వ పరంగా బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామస్తులు బోయిని వెంకట్, మురళి, స్వామి, అశోక్, పిట్ల జగన్, పురంశెట్టి శ్రీనివాస్, భైరవచారి, కానుగంటి భానుచందర్, ప్రవీణ్, కుమ్మరి స్వామి, శేఖర్, యాదగిరి, పర్శరాములు తదితరులు పాల్గొన్నారు.

పట్టు రైతుల సమస్యలు పరిష్కరించాలి

పట్టు రైతుల సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

సిద్ధిపేట అర్బన్, అక్టోబర్ 12, ప్రభాతవార్త :

రైతుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గురువారం సిద్ధిపేట జిల్లా పట్టు రైతుల సంఘం అధ్వర్యంలో రైతులు హైదారాబాద్‌లోని రాష్ట్ర పట్టు పరిశ్రమశాఖ కార్యాయలంలో జాయింట్ డైరెక్టర్ లతకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ 2018 సంవత్సరం నుంచి ఇప్పటి వరకు పెండింగ్‌లో ఉన్న ఇన్సెంటివ్ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. తిరుమలగిరి, జనగామ మార్కెట్‌లో రైతులు అమ్మిన రోజు డబ్బులు ఇవ్వకుండా 15 నుంచి నెల రోజుల వరకు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. పట్టుగూళ్లు అమ్మిన రోజే రైతులకు మార్కెట్‌లో డబ్బులు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పట్టుపురుగులకు వినియోగించే మందులను, పరికరాలను సబ్సీడిపై రైతులకు ఎప్పుడు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. రైతుల సమస్యలపై జాయింట్ డైరెక్టర్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా పట్టు రైతుల సంఘం అధ్యక్షులు పెద్దోళ్ల ఐలయ్య, ఉపాధ్యక్షులు పిఎస్ యాదగిరి, సహాయ కార్యదర్శి దేవయ్య, కోశాధికారి రాగుల రాజు, కార్యవర్గ సభ్యులు బొగ్గుల నరసింహులు, అంజనేయులు, సంతోష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మల్లన్న హుండీ ఆదాయం రూ.65,18, 785

హుండీ ఆదాయాన్ని లెక్కిస్తున్న దృశ్యం

కొమురవెల్లి, అక్టోబర్ 12, ప్రభాతవార్త : మండల కేంద్రంలోని శ్రీ కొమురవెల్లి మల్లికార్జున సా ్వమి దేవాలయం 62 రోజుల హుండీ ఆదాయాన్ని గురువారం ఆలయ అవరణలో లెక్కించారు. రూ.65, 18,785 నగదు, 25 గ్రాముల బంగారం, 4,500 గ్రాముల వెండి, వెయ్యి కిలలో బియ్యం, 11 విదేశీనోట్లు వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ఇవో బాలాజీ, ఏఈవో అంజయ్య, ప్రధాన అర్చకులు మల్లికార్జున్, అధికారులు నీల శేఖర్, అర్చక బృందం సభ్యులు, సేవా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్మీ ఉద్యోగానికి ఎంపికైన యువకులకు సన్మానం

గజ్వేల్, అక్టోబర్ 12 (ప్రభాతవార్త): గజ్వేల్ మండలం గిరిపల్లి గ్రామానికి చెందిన పిట్ల భానుప్రసాద్, వీరారెడ్డిపల్లికి చెందిన పాపని కీర్తికుమార్‌లు ఆర్మీ ఉద్యోగానికి ఎంపికయ్యారు. ఈ విషయం తెలుసుకున్న గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 3వ వార్డు కౌన్సిలర్ మర్కంటి వరలక్ష్మి కనకయ్య ఆర్మీ ఉద్యోగానికి ఎంపికైన యువకులను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గజ్వేల్ మండలం నుండి ఆర్మీ ఉద్యోగానికి ఎంపిక కావడం అభినందనీయమన్నారు. ఎంపికైన వారు 7 నెలల్లో శిక్షణ పూర్తి చేసుకొని ఉద్యోగంలో చేరడం మంచి పరిణామమన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ ఉపాధ్యక్షుడు ఎల్లేశం, 3వ వార్డు అధ్యక్షుడు శ్రీరాం మల్లేశం, యూత్ అధ్యక్షుడు కాటు కళ్యాణ్, ఉడుగుల గణేష్, రొట్టెల రవి, మాధరమైన కార్తిక్, మర్కంటి హరీష్, పూదరి శ్రీకాంత్, దువ్వల నరేష్, మొగుళ్ళ రాజు తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా తరిలిస్తున్న బియ్యం లారీ పట్టివేత

జోగిపేట, అక్టోబరు 12 ప్రభాతవార్త: ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున లారీ బియ్యాన్ని జోగిపేట పోలీసులు పట్టుకున్నారు. గురువారం నమ్మదగిన రహస్య సమాచారం మేరకు జోగిపేట పరిధిలోని సంగుపేట శివారులో పోలీసులు వాహనాల తనిఖీ చేపట్టారు. బోల్లారం నుంచి బియ్యం లోడ్‌ను అక్రమంగా నాందేడ్‌ను తరలిస్తున్నారు. లారీ నెం. ఎంహెచ్ 26, ఎడి 0498 లారీలో ఎలాంటి అనుమతులు లేకుండా ప్రభుత్వ బియ్యాన్ని ఎక్కువ ధరకు అమ్ముకోవడానికి లారీ డ్రైవర్ రియాజ్‌ఖాన్, క్లీనర్‌లు సయ్యద్ అంజాద్‌లు యజమాని సయ్యద్ హకీమ్‌లు బియ్యం తరలిస్తున్నారు. బియ్యం 17క్వింటాళ్లు, 380 బియ్యం బ్యాగులు ఉన్నాయని వీటి విలువ సుమారు రూ.2,10,000 ఉంటుందని పోలీసులు తెలిపారు. రియాజ్‌ఖాన్, సయ్యద్ అంజాద్, యజమాని హకీమ్‌లపై కేస్ నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

15న జరిగే బిసిల రాష్ట్ర మహాసభలకు రండి

హైదరాబాద్, అక్టోబరు 12,ప్రభాతవార్త: ఈనెల 15న కాచిగూడలో జరిగే బిసిల రాష్ట్ర మహాసభలకు హాజరుకావాలని వివిధ పార్టీల నేతలను తెలంగాణ బిసి సంక్షేమసంఘం ఆహ్వానించింది. ఈమేరకు గురువారం రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ, జాతీయకన్వీనర్ గుజ్జకృష్ణల ఆధ్వర్యంలోని ప్రతినిధి బృందం కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ గౌడ్, విహెచ్, మల్లురవి, టిజెస్ అధ్యక్షులు కోదండరాం, టిడిపి అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్, బిఎస్పీ అధ్యక్షులు ఆర్.ఎస్ ప్రవీణ్‌కుమార్‌లను కలిసి ఆహ్వానపత్రిక అందజేశారు. ఈసందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ మాట్లాడుతూ బిసి ముఖ్యమంత్రి అభ్యర్థిని ప్రకటించాలని, బిసిలకు అన్నిపార్టీలు 50శాతం టికెట్లు ఇవ్వాలన్న ప్రధాన డిమాండ్‌తో జరిగే ఈమహాసభల్లో అన్నిఅంశాలను చర్చించి ఎన్నికలకు భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామన్నారు. బిఆర్ఎస్‌లాగే బిజెపి, కాంగ్రేస్‌లు మోసం చేయాలని చూస్తే గత ఎన్నికల్లో పట్టిన గతే మళ్లీ పడతుందని హెచ్చరించారు. బిజెపి, కాంగ్రేస్, టిడిపి, బిఎస్పి, టిజెస్ పార్టీలు బిసిల అనుకూల చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈప్రతినిధి బృందంలో కోలాజనార్థన్, పి.సుధాకర్‌ముదిరాజ్, నందగోపాల్, వేముల రామకృష్ణ, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ సంబరాలు నిర్వహిస్తున్న దృశ్యం

అడపిల్లలను అన్నింటిలో ప్రోత్సహించాలి

సిద్ధిపేట అర్బన్, అక్టోబర్ 12, ప్రభాతవార్త :

జిల్లా మహిళ సాధికారత కేంద్ర, మహిళా శిశు సంక్షేమ శాఖ అధ్వర్యంలో గురువారం మండల పరిధిలోని నాంచారుపల్లి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు, తల్లిదండ్రులకు భేటీ బచావో, భేటీ పాడావో ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. పిల్లల చట్టాలను వివరించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు పద్మావతి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ భాగ్యలక్ష్మీ, జిల్లా సాధికారత జిల్లా మిషన్ కో-అర్డినేటర్ వాసవి, జెండర్ స్పెషలిస్టులు లావణ్య,పద్మలు మాట్లాడుతూ అడపిల్ల పుట్టిందంటే ఇంట్లో పండగ వాతావరణం నెలకొంటుందని ప్రతి అడపిల్లను ప్రోత్సహించాలన్నారు. పాఠశాలలో బతుకమ్మ పండుగ సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో నాగరాజు,ఉపాధ్యాయులు మల్లికార్జున్‌రడ్డెడ్డి, దేవరాజు, ప్రవంతి, సుజాత, అంగన్‌వాడీ టీచర్, ఆశ కార్యకర్త, పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

అట్టహాసంగా ముగిసిన ఉమ్మడి జిల్లా యోగాసన ఎంపికలు

యోగాసనలు చేస్తున్న దృశ్యం

సిద్ధిపేట, ప్రభాతవార్త ప్రతినిధి : జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అధ్వర్యంలో ఉమ్మడి జిల్లా యోగాసన పోటీలు జిల్లా కేంద్రంలోని టిటిసి భవన్‌లో గురువారం నిర్వహించారు. పోటీలకు ఉమ్మడి జిల్లా నుంచి 150 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. అండర్-14, 17 బాల బాలికలకు పోటీలు నిర్వహించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన 40 మంది క్రీడాకారులను ప్రాబబుల్స్‌గా రాష్ట్రస్థాయి పోటీల కోసం ఎంపిక చేశారు. రాష్ట్ర స్థాయి పోటీలు సిద్దిపేటలో ఈనెల 28, 29. 30 తేదీలలో నిర్వహించడం జరుగుతుందని స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా అర్గనైజింగ్ కార్యదర్శి పన్యాల రామేశ్వర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాష్ట్రస్థాయి పోటీలలో అధిక స్థాయిలో మెడల్స్ సాధించేలా కృషి చేస్తామన్నారు. వ్యాయామ ఉపాధ్యాయులు, తోట సతీష్,వెంకటస్వామి, ఉప్పలయ్య, రాధిక,రజిని, విజయ్, స్వప్న, నర్సింలు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలి

కుకునూరువల్లి బిజెపి కార్యకర్తల సమావేశం నిర్వహించిన దృశ్యం

కొండపాక, అక్టోబర్ 12, ప్రభాతవార్త

బిజెపి పార్టీని బలోపేతం చేయడం కోసం ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి పని చేయాలని ఉమ్మడి మండలాల అధ్యక్షుడు మన్నెం శశిధర్‌రెడ్డి పిలుపు నిచ్చారు. గురువారం కుకునూరుపల్లి మండల కేంద్రంలోని ఒ పంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పిఎం విశ్వకర్మ పథకం ద్వారా 18 సాంప్రదాయ కుల వృత్తులకు సంబంధించి 5 శాతం వడ్డీతో మొదటి దశలో రూ॥ ఒక లక్ష, రెండవ దశలో రెండు లక్షల లోన్ తీసుకొవచ్చునని తెలిపారు. అంతేకాకుండా నైపుణ్య అబివృద్ది కోసం చేతి వృతుల వారికి శిక్షణ కాలంలో రోజుకు రూ॥ 500 చేల్లిస్తు శిక్షణను ఇవ్వడం జరుగుతుందని వివరించారు. గజ్వేల్ నియోజకవర్గంలో జెండా ఎగుర వేద్దామని కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు దారం గురువరెడ్డి, నాయకులు అనూష్, మండల ఉపాధ్యక్షుడు కూరెళ్ల నగేందర్‌రెడ్డి, రెడ్డమైన లింగం, గౌరారం కృష్ణ, మేర భిక్షపతి, కర్ణాకర్, రాంరెడ్డి, కుమారస్వామి, అంజనేయులు, నాగరాజు, కిషోర్ పంతులు, బాలనర్సయ్య, సంతోష్, మంద రాజు, గణేష్, కర్ణాకర్, సందీప్, కనకయ్య, అశోక్, నరేష్, హరి తదితరులు పాల్గొన్నారు.

అవకాశమివ్వండి అభివృద్ధి అంటే ఎంటో చూపిస్తాం

మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు

సభలో మాట్లాడుతున్న మైనంపల్లి హన్మంతరావు

చిన్నశంకరంపేట,అక్టోబర్ 12,ప్రభాతవార్త:

ఈ సారి మెదక్ నుండి కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇవ్వాలని, అవకాశం ఇస్తే అభివృద్ధి అంటే ఎంటో చేతల్లో చూపిస్తామని మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు,తనయుడు రోహిత్‌రావులు కోరారు. గురువారం నాడు చిన్నశంకరంపేట పట్టణ కేంద్రంలోని స్థానిక శ్రీనివాస గార్డెన్‌లో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో వారు పాల్గొని మాట్లాడుతూ నియోజక వర్గం అభివృద్ధిలో ముందుకు వెళ్లాలంటే కాంగ్రెస్ పార్టీ నుండి పోటీచేస్తున్న మైనంపల్లి రోహిత్‌ను భారి మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు. మెదక్ జిల్లాకు సంబంధించిన 18 ప్రభుత్వ కార్యాలయాల వరకు మంత్రి హరిష్‌రావు సిద్దిపేటకు తరలించుకుపోతుంటే ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి ఎంచేస్తున్నారని, తోమ్మిది సంవత్సరాలుగా మెదక్‌ను ఎవరూ పట్టించుకోలేదని, సిద్దిపేటపై ఉన్న ప్రేమ మెదక్ పై ఎందుకు లేదని ప్రశ్నించారు. ఒక్కసారి గెలిపించి చూడండి అభివృద్ధిని రెసుగుర్రంలా పరిగెత్తిస్తా అని రోహిత్‌రావు అన్నారు. మైనంపల్లి స్వచ్ఛంధ సంస్థ ద్వారా ఇప్పటికే బోర్లు తవ్వించామని, ఆ పనులు గెలిచినా ఓడినా అలాగే కొనసాగుతాయని స్పష్టం చేశారు. తన తండ్రి హనుమంతరావు మెదక్ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారని, ఇప్పటికి గ్రామాలకు వెళ్తే హనుమంతన్న ఆర్థిక సహాయం చేశారు. అంబులెన్స్‌లు పెట్టాడు, ట్యాంకర్ల ద్వారా నీళ్లందించారని ప్రజలు చెప్పుకుంటే గర్వంగా ఉందన్నారు. మైనంపల్లి రోహిత్‌రావు మెదక్ నుండి పోటీ చేస్తున్నారని, నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే రోహిత్‌రా వును గెలిపించాలని హనుమంతరావు ప్రజలను కోరారు. కొండాపూర్,మాందాపూర్ గ్రామాల పోడు భూముల సమస్యలను 50 రోజులలో పరిష్కరిస్తామని హామిని చ్చారు. ఇందిరా గాంధీ హాయంలో నిర్మించిన భవనంలో తపాల కార్యాలయం ఉన్నప్పటికి ప్రధాన తపాల శాఖను సిద్దిపేటకు తరలిస్తుంటే మెదక్ ఎమ్మెల్యే చోద్యం చూస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ మాజీ జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి తిరిగి పార్టీలో చేరగ ఖండువా కప్పి స్వాగతం పలికారు. వివిధ పార్టీల నుండి భారి సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పార్టీలో చేరగా వారికి ఖండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ సర్పంచిరాజిరెడ్డి, న్యాయవాది జీవన్ రావు, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు అశోక్, మాజీ ఎఎంసీ చైర్మన్ గంగా నరేందర్, మాజీ ఎంపీపీలు పాండరిగౌడ్,బోయిని అరుణ, మాజీ జడ్పిటీసీ సభ్యుడు సిద్దిరాం రెడ్డి, పీసీసీ సభ్యుడు సుప్రభాత్‌రావు, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు శివకుమార్, ఎంపీటీసీ ప్రసాద్‌గౌడ్, ఉప సర్పంచి జీవన్, నాయకులు గోపాల్‌రెడ్డి, రమేష్‌గౌడ్, మేడి గణేష్, రాజశేఖర్, మోహన్ నాయక్, తీగుళ్ల బిక్షపతి పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రుస్తుంపేట ఉన్నత పాఠశాలలో బతుకమ్మ సంబరాలు జరుపుకుంటున్న విద్యార్థినులు, ఉపాధ్యాయులు తదితరులు

రుస్తుంపేటలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

నర్సాపూర్, అక్టోబర్ 12.ప్రభాతవార్త: మండల పరిధిలోని రుస్తుంపేట గ్రామంలోగల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలంగాణ సాంద్రాయమైన సద్దుల బతుకమ్మ పండగను పురస్కరించుకొని గురువారం ఈ ఉన్నత పాఠశాలలో విద్యార్థినులు, ఉపాధ్యాయులు కలిసి బతుకమ్మ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా పాఠశాల ఆవరణలో విద్యార్థినులు, మహిళలు బతుకమ్మలను తీసుకు వచ్చి పాఠశాల ఆవరణలో ఒక చోట చేర్చి బతుకమ్మ ఆటను ఆడారు. ఈ బతుకమ్మ సంబరాల్లో పాఠశాలకు చెందిన విద్యార్థినులు.ఉపాధ్యాయులు, మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రుస్తుంపేట ఉన్నత పాఠశాలలో బతుకమ్మ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు.కాగా ఈరోజునుండి తసరా సెలవులను ప్రకటించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణమూర్తి,ఉపాధ్యా యులు పద్మజ, సుధారాణి, శ్రీలత,లక్ష్మణ్‌స్వామి,కృష్ణ,రేగన్‌నాయుడు, పాపయ్య, సుదర్శన్ తో పాటు పాఠశాల విద్యార్థిని. విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నర్సాపూర్‌లో వాహనాల తనిఖీ

నర్సాపూర్‌లోని మల్లికార్జునస్వామి ఆలయం వద్ద వాహనాల తనిఖీ చేస్తున్న పోలీసులు

నర్సాపూర్, అక్టోబర్ 12.ప్రభాతవార్త: తెలంగాణా రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు నిర్వహిస్తున్నందున ప్రభుత్వం ఎన్నికల కోడ్ విధించిన నేపధ్యంలో నర్సాపూర్‌లో బుదవారం నర్సాపూర్ పోలీసులు అన్ని ప్రదాన రూట్లల్లో వాహానాలను తనిఖీ కార్యక్రమాన్ని చేపట్టారు. తూప్రాన్ డిఎస్పీ యాదగిరి రెడ్డి, అదేశాల మేరకు నర్సాపూర్ సిఐ షేక్ లాల్ మధార్, ఎస్ఐ శివకుమార్ ల అధ్వర్యంలో వాహనాల తనిఖీని నిర్వహించడం జరిగింది.ఈ మేరకు నర్సాపూర్ హైద్రాబాద్ ప్రధాన రోడ్డులో ని శ్రీ మల్లికార్జునస్వామి ఆలయం వద్ద పోలీసులు నిఘూవేసి ప్రతి వాహనాన్ని తనిఖీ చేశారు. ఈకార్యక్రమంలో ఎస్ఐ 2 శ్రీనివాస్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఖాతాదారుల శ్రేయస్సు కోసం బిఓబి కృషి

-బ్యాంక్ ఆఫ్ బరోడా జనరల్ మేనేజర్ రితీష్‌కుమార్

వర్గల్, అక్టోబర్ 12 (ప్రభాతవార్త): బ్యాంక్ ఆఫ్ బరోడా ఖాతాదారులకు ఎనలేని సేవలు అందిస్తుందని బ్యాంక్ జనరల్ మేనేజర్ రితీష్‌కుమార్ అన్నారు. వర్గల్ మండలకేంద్రంలోని బ్యాంక్ ఆఫ్ బరోడా బ్యాంకులో గురువారం కాసా క్యాంపు నిర్వహించడంతో జనరల్ మేనేజర్ రితీష్‌కుమార్, డిజిఎం గంగాసింగ్, తెలంగాణ నార్త్ రీజియన్ ఏజిఎం చంద్రశేఖర్‌ల చేతులమీదుగా క్యాంపును ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్యాంక్ ఆఫ్ బరోడా బ్యాంకు ద్వారా తక్కువ వడ్డీతో రుణాలను అందిస్తున్నట్లు తెలిపారు. ఖాతాదారుల శ్రేయస్సు కోసం తమ బ్యాంకు అహర్నిశలు కృషి చేస్తుందన్నారు. అనంతరం మండలకేంద్రంలోని శ్రీ విద్యాసరస్వతీ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంకు అధికారులకు ఆలయ వేదపండితులు తీర్థప్రసాదాలు అందజేయడంతో పాటు అమ్మవారి శేష వస్త్రాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ మౌనిక, సిబ్బంది రమేష్, మనీషారెడ్డి, అనిల్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

ఎర్రవల్లి పాఠశాలలో బతుకమ్మ సంబరాలు

మర్కుక్, అక్టోబర్ 12 (ప్రభాతవార్త): మండల పరిధిలోని సిఎం దత్తత గ్రామం ఎర్రవల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులు బతుకమ్మ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థినిలు తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చి పాఠశాల ఆవరణలో బతుకమ్మ పాటలు పెట్టి ఆటలు ఆడారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సంధ్యారాణి మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ఎంతో ప్రత్యేకం అన్నారు. శనివారం నుండి పాఠశాలలకు బతుకమ్మ, దసరా సెలవులు ఉన్నందున గురువారం బతుకమ్మ పండుగ సంబరాలు పాఠశాలలో జరుపుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు అన్నపూర్ణ, శ్రావణి, కుమార్, శ్రీశైలం, విద్యార్థులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ కార్డు నినాదంతో గడపగడపకు ప్రచారం

గడపగడపకు కాంగ్రెస్ గ్యారంటీ కార్యక్రమంలో కాంగ్రెస్ శ్రేణులు

పటాన్‌చెరు,అక్టోబర్ 12,ప్రభాతవార్త: జిన్నారం మండలం సోలక్ పల్లి, ఇమామ్ నగర్ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యాంటిల హామిల నినాదం కరపత్రాలతో ఇంటింటి ప్రచారం జిన్నారం మండల ఎంపీపీ రవీందర్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్‌రెడ్డి, వైస్ ఎంపీపీ గంగు రమేష్ ఆధ్వర్యంలో గడపగడపకు కాంగ్రెస్ పార్టీ అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తామనీ, ఇవి ప్రజలకు స్పష్టంగా అర్థమయ్యేలా వివరిస్తూ ప్రచారం చేపట్టామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ హాయాంలో ఇచ్చిన మాటను తూచా తప్పకుండా నేరవేర్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అని, ఇప్పుడు రాబోయే రోజుల్లో కూడ యావత్‌తెలంగాణలో పార్టీ అధికారంలో వచ్చాక ఇచ్చిన హామీలను వందకు వందశాతం నేరవేరుస్తామని ప్రజలకు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

జిన్నారం మండల కేంద్రంలో బతుకమ్మ సంబరాలు

పటాన్‌చెరు,అక్టోబర్ 12,ప్రభాతవార్త: జిన్నారం మండల కేంద్రంలో గల ప్రతిభ విద్యానికేతన్ హై స్కూల్‌లో గురువారం బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బతుకమ్మ పాటలు,ఆటలతో ఉత్సాహంగా విద్యార్థులు, పాఠశాల ఉపాధ్యాయుల బృందం ఊరెగింపు కార్యక్రమం చేపట్టారు. అంతకు ముందు పాఠశాలలో తెలంగాణ సంస్కృతి సంప్రదాయానికి అద్దం పట్టె విధంగా పువ్వుల పండుగ ప్రతిబింభమైన బతుకమ్మను రంగురంగుల పువ్వులతో పేర్చి విద్యార్థినులు బతుకమ్మ ఆకారంలో ప్రత్యేకంగా చేసిన నృత్యాలు విశేషంగా అలరించాయి. ఈ సందర్భంగా ఏర్పడిన కార్యక్రమంలో ప్రతిభ విద్యానికేతన్ హై స్కూల్ ప్రిన్సిపల్ మాట్లాడుతూ తెలంగాణ సంప్రదాయానికి చిహ్నమైన బతుకమ్మ సంబరాలను ఆనందభరితంగా నిర్వహించడం పట్ల పాఠశాల బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

కాంగ్రెస్ గ్యారంటీ పథకాలపై ప్రచారం చేస్తున్న కాట శ్రీనివాస్‌గౌడ్

కాంగ్రెస్ గ్యారంటీ పథకాలపై ప్రచారం చేస్తున్న కాట శ్రీనివాస్‌గౌడ్

అమీన్‌పూర్, అక్టోబర్12 ప్రభాతవార్త:

కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ పథకాలతో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ పటాన్‌చెరు నియోజకవర్గ ఇంచార్జి కాట శ్రీనివాస్‌గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. గురువారం అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని వందనపురి కాలనీ శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. అనంతరం వందనపురి కాలనీ, భరత్‌నగర్ కాలనీ, మల్లారెడ్డి కాలనీ, నల్లూరి హైట్స్, ఎస్.ఎల్.ఎన్ హోమ్స్ కాలనీలలో తిరుగుతూ కాలనీ వాసులతో సమావేశమై వారి సమస్యలు తెలుసుకుంటూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాలను కాలనీవాసులకు వివరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాలను కార్యకర్తలు, నాయకులు విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రజలకు న్యాయం జరుగుతుందని, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్‌గౌడ్, మున్సిపాలటీ ప్రెసిడెంట్ శశిధర్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్, కౌన్సిలర్ లావణ్య, శశిధర్, జనరల్ సెక్రటరీలు రమేష్ యాదవ్, ఎండీ సలీమ్, మహేష్, నాయకులు ప్రకాష్, మురళి, విజయ్, ఈశ్వర్‌రెడ్డి, చంద్రశేఖర్, ప్రవీణ్, గోపాల్‌రెడ్డి, భిక్షపతి, మల్లేష్, చుక్కారెడ్డి, అప్పారావు, శ్రీనివాస్, ఎల్లయ్య, సురేష్, లక్ష్మీకాంత్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వైశ్య ఫెడరేషన్ ఆధ

మోర్గిలో బతుకమ్మ సంబరాలు జరుపుకుంటున్న విద్యార్థులు

నాగల్‌గిద్దలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

నాగల్‌గిద్ద, అక్టోబరు 12, ప్రభాతవార్త: మండల కేంద్రమైన నాగల్‌గిద్దతో పాటు మండలంలోని మోర్గి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు బతుకమ్మ వేడుకలను ఘనంగా ఆనందోత్సవాలతో జరుపుకున్నారు. గురువారం మోర్గి మోడల్ పాఠశాలలో, మండల కేంద్రమైన నాగల్‌గిద్దలోని గాయత్రి పాఠశాలలో విద్యార్థినులు బతుకమ్మ వేడుకలను జరుప ్రకున్నారు. రంగు రంగు పూలతో అలంకరించిన బతుకమ్మల చుట్టూ పాటలు పాడుతూ సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రిన్సిపాల్‌లు రమేష్, సంగమేష్, ఉపాధ్యాయులు హన్మంత్‌రావు, జగన్, దత్తు, తుకారాం, ప్రియాంక, గంగామణి, మమత, రీనా, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా పిడిఎస్‌యు 49వ ఆవిర్భావ దినోత్సవం

సంగారెడ్డిలో పిడిఎస్‌యు జండాను ఆవిష్కరిస్తున్న దృశ్యం

సంగారెడ్డి టౌన్, అక్టోబరు 12, ప్రభాతవార్త: ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్‌యు) ఆవిర్భభించి నేటికి 49 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలో గురువారం ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని ఐబి వద్ద పిడిఎస్‌యు జండాను జిల్లా సంఘం అధ్యక్షులు ఎం సురేష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ ఎందరో ఉద్యమ త్యాగ ఫలితంగా, ఎందరో అమరవీరుల చూసిన బాటలో జార్జిరెడ్డి, శ్రీపాద, శ్రీహరి జంపాల, చంద్రశేఖర్ లాంటి విద్యార్థులు త్యాగాలతో పిడిఎస్‌యు ఏర్పడిందన్నారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి పిడిఎస్‌యు చేస్తున్న పోరాటాలు ఎనలేవివిగా ఉన్నాయన్నారు. ప్రత్యేక తెలంగాణ సాధనలో పిడిఎస్‌యు కార్పోరేటీకరణను వ్యతిరేకంగా ఎన్నో పోరాటు నిర్వహిస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలను ఎండగడుతూ వస్తున్నామన్నారు. కేంద్రంలో రెండవ మారు బిజెపి అధికారంలోకి రాగానే విద్యారంగాన్ని నిర్వీర్యం చేసూన ఆశాస్త్రీ భావాలను, మూడనమ్మకాలను పెంపొందించే నూతన జాతయ విద్యా విధానం తీసుకొచ్చి విద్యా ప్రయివేటీకరణ, కాషాయీకరణ ంఐసే నడుపుతోందని దుయ్యబట్టారు. కార్యక్రమంలో పిడిఎస్‌యు జిల్లా ఉపాధ్యక్షులు సందీప్, జిల్లా, డివిజన్ నాయకులు మల్లేశ్వరి, శివ, సమీ, సిద్దేశ్వర్, ఆనంద్, శ్రీనిధి, వంతన, సంధ్య, ఆకాష్, ప్రవీణ, శ్రీకాంత్, అస్లాం, నవీన్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో బతుకమ్మ సంబరాలు

ఝరాసంగం, అక్టోబరు 12, ప్రభాతవార్త: మండల కేంద్రమైన ఝరాసంగంతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లోని ప్రభుత్వ, ప్రయి వేటు పాఠశాలల్లో గురువారం బతుకమ్మ వేడుకలను విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘనంగా జరుపుకున్నారు. దసరా సెలవులు ప్రారంభం అవుతుండటంతో పాఠశాలకు చివరి రోజైన గురువారం విద్యార్థులు రంగు రంగు పూలతో అందంగా అలంకరించిన బతుకమ్మల చుట్టూ ఆటలు పాడుతూ, పాటలు పాడుతూ వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు. విజ్ఞాన జ్యోతి మోడల్ స్కూల్‌లో విద్యార్థులు సంబరాలు మిన్నంటాయి. ఆయా కార్యక్రమాల్లో ఉపాధ్యాయులు విష్ణువర్ధన్‌రెడ్డి, రత్నయ్య, రాంచందర్ భీంవంశీ, వెంకటేశ్వర్లు, బొగ్గుల నాగన్న పాల్గొన్నారు.

శెల్గిర జడ్పీహెచ్‌ఎస్‌లో..

ఝరాసంగం, అక్టోబరు 12, ప్రభాతవార్త: మండలంలోని శెల్గిరా గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం విద్యార్థులు బతుకమ్మ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. రంగు రంగు పూలు, రంగురంగు కాగితాలతో అందంగా బతుకమ్మలను పేర్చుకుని బతుకమ్మల చుట్టూ ఆటలు ఆడుతూ, పాటలు పాడుతూ సంబరాలు చేసుకున్నారు. అనిత, ఉపాధ్యాయులు నరసప్ప, మంజుల, విద్యార్థులు పాల్గొన్నారు.

సర్పంచ్‌ను పరామర్శించిన బిఆర్ఎస్ నేతలు

మనూర్, అక్టోబరు 12, ప్రభాతవార్త: అనారోగ్యానికి (కిడ్నీ శస్రనత చికిత్స) గురై ఆసుపత్రిలో చికిత్స అందుకుని ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న మండలంలోని ఉసిరికెపల్లి సర్పంచ్ రాజేందర్‌ను గురువారం బిఆర్ఎస్ నాయకులు పరామర్శించారు. ఉసిరికెపల్లి గ్రామంలోని సర్పంచ్ రాజేందర్ పాటిల్ నివాసానికి బిఆర్ఎస్ యువ నాయకులు మహేరెడ్డి రోషన్‌రెడ్డి, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు విఠల్‌రావు పాటిల్, ధర్వాన్ సర్పంచ్ సిద్దేశ్వర్, తోర్నాల్ ఉప సర్పంచ్ మోసిన్, గ్రామ పార్టీ నాయకులు వెంకట్‌రావు పాటిల్, అనిల్, దిలీప్ పాటిల్, కిషన్‌రావు పాటిల్, సమ్మీ, నియోజకవర్గ బిఆర్ఎస్వి అధ్యక్షులు అంజూగౌడ్‌లు చేరుకుని రాజేందర్ పాటిల్ ఆరోగ్య పరిస్థితిని అడిగితెలుసుకున్నారు.

ముఖ్యమంత్రి కెసిఆర్‌ను సభలో నిలదీస్తాం

ఆల్‌ఇండియా ఫార్వర్డ్‌బ్లాక్ నాయకులు గవ్వ వంశీధర్‌రెడ్డి

హుస్నాబాద్,అక్టోబరు12,ప్రభాతవార్త

ఈ నెల సెంటిమెంట్‌గా హుస్నాబాద్ నియోజకవర్గమైన హుస్నాబాద్ బహిరంగసభలో ముఖ్యమంత్రి కెసిఆర్‌ను నిలదీయనున్నట్లు ఆల్‌ఇండియా ఫార్వర్డ్‌బ్లాక్ రాష్ట్ర నాయకులు గవ్వ వంశీధర్‌రెడ్డి ప్రకటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హుస్నాబాద్ ప్రాంతం ఎన్నికల విషయంలో సెంటిమెంట్ బాగానే ఉంది కానీ ఇక్కడి అభివృద్ధి విషయంలో మాత్రం ఎందుకు వెనక్కినెడుతున్నారని ఆయన ప్రశ్నించారు.హుస్నాబాద్ పట్టణంలోని ఎల్లమ్మచెరువు విషయంలో మినీట్యాంకుబండుగా ఎన్ని ఏండు పడుతుందని ప్రశ్నించారు.అదే తన స్వంత జిల్లాలోని కోమటిచెరువు మాత్రం హుటాహుటిన పూర్తి చేసుకుని హుస్నాబాద్‌ను మాత్రం ఎందుకు నిర్లక్ష్యం చేసారని ప్రశ్నించారు.ఇదే తరహాలో భీమదేవరపల్లి మండలం కొత్తకొండలోని వీరభద్రస్వామి దేవాలయంకు చేసిన అభివృద్ధి ఏమిటో చెప్పాలని ఆయన డిమండ్ చేశారు.దీంతో పాటు ప్రాజెక్టు విషయానికొస్తే గౌరవెళ్ళి ప్రాజెక్టును పూర్తి చేసేందుకు ఇంకా ఎంత కాలం సమయం పడుతుందో చెప్పాలని వంశీధర్‌రెడ్డి ప్రశ్నించారు.ఇవన్నీ విషయాలపై ప్రజలను చైతన్యం చేసేందుకు సిఎంను నిండుసభలో నిలదీయనున్నట్లు వంశీధర్‌రెడ్డి ప్రకటించారు.

బిఆర్ఎస్‌తోనే అభివృద్ధి : ఎంపి

మిరుదొడ్డి, అక్టోబర్ 12, ప్రభాతవార్త : బిఆర్ఎస్‌తోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని ధర్మారం గ్రామంలో పెద్దమ్మ, బీరప్ప దేవాలయాను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరా రెడ్డిపల్లిలో ముదిరాజ్, గౌడ సంఘం నాయకులు శాలువాలతో ఎంపిని సన్మానించారు. అనంతరంవీరారెడ్డిపేట మదిర మాద న్నపేటలో ఎంపి పర్యటించి కాలనీవాసుల సమస్యలు అడిగి తెలుసు కున్నారు. కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు. అయన వెంట లక్ష్మీలింగం, జీడిపల్లి రవి, పుష్పబాగులు, వెంకటరెడ్డి, యాదగిరి,బాల మల్లేశంగౌడ్, పంజాల శ్రీనివాస్‌గౌడ్, లింగాల వెంకటరెడ్డి, బోయ శ్రీనివాస్, మురళి, రాజేశ్వర్‌రెడ్డి, నరేష్, కమలాకర్‌రెడ్డి, రాధాకృష్ణ, సానయాదగిరి తదితరులు పాల్గొన్నారు.

ఎంపిని సన్మానిస్తున్న ముదిరాజ్ సంఘం నాయకులు

వర్షదినాల ఏర్పాట్లపై పురప్రముఖులతో చర్చిస్తున్న కార్పోరేటర్ పుష్పనగేష్

పర్వదినాల ఏర్పాట్లపై కార్పోరేటర్ ప్రముఖులతో చర్చ

రామచంద్రాపురం, అక్టోబరు 12, ప్రభాతవార్త: ప్రతి సంవత్సరం లాగే ఈ సారి సైతం రామచంద్రాపురం డివిజన్ సంగే మార్కెట్‌లో ఏర్పాటు చేయనున్న బతుకమ్మ, దసరా, రావణ దహనకాండ కార్యక్రమాలు నిర్వాహణపై గురూరం కార్పోరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ డివిజన్ ప్రముఖులు, ఆలయాల కమిటీ బాధ్యులు, పురోహితులు బాలకృష్ణ, ఆయా కుల సంఘాల నాయకులతో చర్చలు నిర్వహించారు. రామచంద్రాపురం మందుములలో ఉన్న ఆంజనేయస్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి పండగ ఏర్పాట్లపై చర్చించారు. ఈ నెల 21వ తారీఖున సాయంత్రం 5 గంటలకు బతుమక్క పండగను జరుపుకోవడానికి, 23న సోమవారం దసరా పండగను పురష్కరించుకుని సాయంత్రం 5.15 నిమిషాలకు జమ్మి పూజ, సాయంత్రం 6.30 గంటలకు రామచంద్రాపురం సండే మార్కెట్‌లో రావణ దహనకాండ జరుపుకొనుటకు తీర్మానించినట్లు కార్పోరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ ప్రకటించారు. కార్యక్రమంలో ఆలయ కమిటి అధ్యక్షులు లక్ష్మన్, పట్టణ అధ్యక్షులు ఆలూరి గోవింద్, సర్కిల్ అధ్యక్షులు పరమేష్, కారిక సత్యనారాయణ, శ్రీనివాస్‌గౌడ్, సోను గౌడ్, మావీన్ గౌడ్, బేకు యాదయ్య, కారికే యాదయ్య కురుమ, నర్సింహారెడ్డి, మహేందర్‌రెడ్డి, ఐలేష్ యాదవ్, ఎల్వర్తి మల్లేష్, మంగలి కుమార్, చాకలి నర్సింహా, గడ్డం కుమార్, రవి, సీఎం మల్లేష్, పెరిగి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బతుకమ్మ వేడుకలు

పాఠశాలలో బతుమక్క వేడుకలు జరుపుకుంటున్న విద్యార్థులు

పాపన్నపేట, అక్టోబరు 12, ప్రభాతవార్త: విద్యార్థులు చదువుతో పాటు సంస్కృతిక కార్యక్రమాల్లో, సాంప్రదాయాలను అవర్చుకోవాల్సిన అవరసం ఉందని శ్రీవిద్య పాఠశాల ప్రిన్సిపాల్ రవీందర్ గుప్తా అన్నారు. గురువారం మండల కేంద్రమైన పాపన్నపేటలోని శ్రీ విద్య పాఠశాలలో బతుకమ్మ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు రంగు రంగు వస్త్రాలను ధరించి రంగు రంగు పూలు, కాగితాలలో అందంగా బతుకమ్మలను పేర్చి ఆటలు, ఆడుతూ పాటలు పాడుతూ వేడుకలను ఆనందోత్సవాలతో ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సుమన్, నిటలాక్షప్ప, వసుంధర, ఇందిరా, అనురాధ, ప్రియాంక, నవనీత, ప్రవంతి, శ్రీలా, నిర్మల, రోజా, వనజ, సుజాత, రేణుక, జ్యోతి స్వప్న, విద్యార్థులు పాల్గొన్నారు.

న్యాల్‌కల్ మండలంలో ..

న్యాల్‌కల్, అక్టోబరు 12, ప్రభాతవార్త: మండల కేంద్రమైన న్యాల్‌కల్‌తో పాటు మండలంలోని చాల్కి గ్రామంలో గురువారం బతుకమ్మ వేడుకలను ఘనంగా ఆనందోత్సవాల మధ్య జరుపుకున్నారు. న్యాల్‌కల్‌లోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల, మండలంలోని చాల్కి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో గురువారం విద్యార్థులు బతుకమ్మ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. రంగు రంగు పూలు, కాగితాలతో బతుకమ్మలను అందంగా పేర్చుకుని పాఠశాల ఆవరణలో బతుకమ్మల చుట్టూ బొడ్డెమ్మ ఆటలు ఆడుకుంటూ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో పాఠశాలల బాధ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మాణిక్‌ప్రభు పాఠశాలలో ..

జహీరాబాద్, అక్టోబరు 12, ప్రభాతవార్త: పట్టణంలోని మాణిక్‌ప్రభు వీధిలోని మాణిక్ ప్రభు పాఠశాలలో గురువారం ముందస్తు బతుకమ్మ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఆర్యవైశ్య మహిళా సంఘం అధ్యక్షురాలు మారమ మార్ కల్పన, ఆత్మ కమిటి మాజీ డైరెక్టర్ పద్మజ, సాత్వి, మారుద్యోజి మహిళా సంఘం అధ్యక్షురాలు గంజి మంజులత, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మారెల్లి వెంకటయ్య, పద్మశాలి సంఘం అధ్యక్షులు గడ్డం జనార్ధన్, కార్యదర్శి మనోహర్, కోశాధికారి గడ్డం నాందేవ్‌లు పాల్గొనగా విద్యార్థులు రంగు రంగు పూలు, కాగితాలతో అందంగా అలంకరించిన బతుకమ్మల చుట్టూ ప్రదిక్షణలు వేస్తూ ఆటలు ఆడుతూ పాటలు పాడారు. బతుకమ్మ పండగ ప్రాముఖ్యతను పలువురు వివరించారు.

మాజీ మంత్రి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ నేతలు

మాజీ మంత్రి చంద్రశేఖర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న బిఆర్ఎస్ నాయకులు

జహీరాబాద్, అక్టోబరు 12, ప్రభాతవార్త: పట్టణంలోని హమాలీ కాలనీ, ఫరీద్‌నగర్ కాలనీ, మండలంలోని జాడి మల్కాపూర్ గ్రామాలకు చెందిన బిఆర్ఎస, బిజెపి శ్రేణులు గురువారం మాజీ మంత్రి, నియోజకవర్గ కాంగ్రెస్ ముఖ్య సమన్వయకర్త డాక్టర్ ఏ చంద్రశేఖర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన ఆయా పార్టీల నాయకులకు చంద్రశేఖర్ పార్టీ ఖండువాలు కప్పి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి చంద్రశేఖర్ మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రజా వ్యతిరేక విదానాలతో విసిగిపోయిన బిఆర్ఎస్ శ్రేణులు కాంగ్రెస్‌లో చేరుతున్నారన్నారు. వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమని, అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగుతుందని వివరించారు. కార్యక్రమంలో జడ్పీటిసి సభ్యులు నాగిశెట్టి రాథోడ్, ఎంపిటిసి సభ్యులు, నాయకులు హెగ్గెల్లి రాములు యాదవ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఎండి ఖాజా, నాయకులు శుక్లవర్ధన్‌రెడ్డి, మక్సూద్, జావీద్, అక్బర్ హుస్సేన్, జాఫర్, అనంత నవీన్ కుమార్ పాల్గొన్నారు.

విద్యార్థులకు పుస్తకాలు, పండ్లు పంపిణీ

చిన్నకోడూరు, అక్టోబర్ 12, ప్రభాతవార్త : మండల పరిధిలోని రామునిపట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ఎన్ఎస్‌యూఐ గ్రామ శాఖ అధ్యక్షులు కర్రె మధు అధ్వర్యంలో గురువారం విద్యార్థులకు పుస్తకాలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు అజ్మత్ మాట్లాడుతూ ఎన్ఎస్‌యూఐ ఎప్పుడు విద్యార్థులకు అండగా ఉంటుందన్నారు. విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత స్తానాలకు చేరుకోవాలన్నారు. విద్యార్థులు ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తేవాలన్నారు. విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో ముందుండాలన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు అజ్జు యాదవ్,అజ్మత్ అలీ, అజయ్, జయంత్, భాను, శేఖర్, సాయి. బన్నీ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేస్తున్న ఎన్ఎస్‌యూఐ నాయకులు

బతుకమ్మ ఆడుతున్న ఆడవడుచులు

బతుకమ్మ సంబరాల్లో ప్రభుత్వ పాఠశాలలు

శివ్వంపేట, అక్టోబర్12 ప్రభాతవార్త: ప్రభుత్వ పాఠశాలలకు ప్రభుత్వం శుక్రవారం నుండి దసరా సెలవులు ప్రకటించడంతో మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో గురువారం విద్యార్థులు బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించడం జరిగింది. బతుకమ్మ పండుగ సంబరాల సందర్భంగా విద్యార్థినిలు ప్రత్యేక వస్త్రాధారణలతో పాఠశాలలకు వచ్చి తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి పూజలు చేసి సంప్రదాయబద్ధంగా తీసుకెళ్లి పాఠశాల క్రీడా మైదానంలో ఉంచి బతుకమ్మల చుట్టూ విద్యార్థినిలు బతుకమ్మ పాటలు పాడుతూ ఆడి పాడి ఉపాధ్యాయులతో కలిసి సందడి చేశారు. మండలంలోని కొంతాన్‌పల్లి ఉన్నత పాఠశాల, పిల్లుట్ల ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పలు గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు బతుకమ్మ సంబరాలు నిర్వహించడం జరిగింది. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది బతుకమ్మ సంబరాలను పాఠశాలల్లో ఘనంగా నిర్వహించడం జరిగిందిన పిల్లుట్ల పాఠశాల హెచ్ఎం సురేష్‌రెడ్డి, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం రాజు తెలిపారు. బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న విద్యార్థినిలం దరికీ సర్పంచులు పెద్దపులి రవి, గైనిబైటి శ్రీనివాస్‌గౌడ్, తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

వెలుర్తిలో 12 లక్షల నగదు పట్టివేత

వివరాలు వెల్లడిస్తున్న తూప్రాన్ సీఐ శ్రీధర్

వెల్దుర్తి, అక్టోబర్12 ప్రభాతవార్త: మండల కేంద్రమైన వెల్దుర్తిలో పోలీసుల తనిఖీల్లో భాగంగా గురువారం తహశీల్దార్ కార్యాలయం వద్ద అనుమానాస్పదంగా ఉన్న కారును తనిఖీ చేయగా 12 లక్షల రూపాయల నగదు దొరకడంతో సీజ్ చేయడం జరిగిందని తూప్రాన్ సీఐ శ్రీధర్, స్థానిక ఎస్ఐ మధుసూదన్‌గౌడ్‌లు తెలిపారు. ఎలక్షన్ కమీషన్ అసెంబ్లీ ఎన్నికల నోటీఫికేషన్ జారీ చేయడంతో పోలీసులు తనిఖీలు ముమ్మరం చేశారు. తూప్రాన్ సీఐ శ్రీధర్, స్థానిక ఎస్ఐ మధుసూదన్‌గౌడ్‌ల ఆధ్వర్యంలో తనిఖీలు చేస్తుండగా అనుమానాస్పదంగా ఉన్న కారులో 12 లక్షల నగదు స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. కాగా మేడ్చెల్ జిల్లా శ్రీరంగవరం గ్రామానికి చెందిన ఎన్. వరలక్ష్మీ వెల్దుర్తి మండలంలోని ఉప్పులింగాపూర్ శివారులో భూమిని కొనుగోలు చేశామని, అట్టి భూమి రిజిస్ట్రేషన్ ఉండటంతో తహశీల్దార్ కార్యాలయానికి చేరుకోవడం జరిగిందని తెలిపారు. కాగా పట్టుబడ్డ 12 లక్షల రూపాయలను ఎన్నికల నియమావళి కమిటీకి అప్పగిస్తామని అన్నారు.

మండలంలో ఎక్సైజ్ అధికారుల తనిఖీలు

తనిఖీలు నిర్వహిస్తున్న ఎక్సైజ్ అధికారులు

వెల్దుర్తి, అక్టోబర్12 ప్రభాతవార్త: ఎన్నికల నియమావళిలో భాగంగా గ్రామాల్లో సారా బట్టీలు, బెల్టు షాపులపై ముమ్మరంగా ఎక్సైజ్ శాఖ అధికారులు తనిఖీలు నిర్వహిస్తున్నారు. గురువారం మండల పరిధిలోని శంశరెడ్డిపల్లి తండా, చర్లపల్లి తండా, మహమ్మద్‌నగర్ తండాలతో పాటు పలు కోళ్ల ఫారాలు, ఫామ్‌హౌస్‌లు, బెల్టు దుకాణాల్లో ఎక్సైజ్ అధికారులు ముమ్మరంగా తనిఖీలు నిర్వహించారు. ఎక్కడైనా సారా బట్టీలు, బెల్టు షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రామాయంపేట ఎక్సైజ్ సీఐ జయసుధ, నరేందర్, ఎస్ఐ విజయ్ సిద్ధార్థ, హెచ్సీ దుర్గయ్య, ఎల్లయ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వెల్దుర్తి ఉన్నత పాఠశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

వెల్దుర్తి, అక్టోబర్12 ప్రభాతవార్త: తెలంగాణ సంస్కృతి సంప్రదాయలకు ప్రతీకైన బతుకమ్మ పండుగను గురువారం మండల కేంద్రమైన వెల్దుర్తిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. అలాగే శేరిలా పాఠశాల, వెల్దుర్తిలో భాష్యం పాఠశాలల్లో సైతం బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినిలు బతుకమ్మలను పేర్చి ఆడిపాడారు. శుక్రవారం నుండి ప్రభుత్వం సెలవులు ప్రకటించడంతో విద్యార్థినిలు ఉపాధ్యాయులతో కలిసి బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు.

పాముకాటుతో మహిళ మృతి

కొల్చారం, అక్టోబర్12 ప్రభాతవార్త: పాముకాటుతో మహిళ మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని కిష్టాపూర్ గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. ఎస్ఐ మహమ్మద్ గౌస్ తెలిపిన వివరాల ప్రకారం కిష్టాపూర్ గ్రామానికి చెందిన నెల్లి జయమ్మ (42) కాలకృత్యాల కోసం ఇంటి నుండి బయటకు వచ్చి ముగించుకొని ఇంట్లోకి వెళ్లి తన భర్తతో నాకు మత్తుగా ఉందని, కళ్లు మూసుకుపోతున్నాయని తెలపడంతో ఏదో విషపురుగు కరించిందని అనుమానించి మెదక్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌కు తరలిస్తుండగా జయమ్మ మార్గమధ్యంలో మృతి చెందింది. మృతురాలి భర్త శేఖులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు కొల్చారం ఎస్ఐ మహమ్మద్ గౌస్ తెలిపారు.

కాళేశ్వరం కాలువలో పడి ఒక వ్యక్తి మృతి

నర్సాపూర్,నర్సాపూర్ రూరల్, అక్టోబర్ 12.ప్రభాతవార్త:

ప్రమాదవశాత్తున కాళేశ్వరం కాలువలో పడి ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని ఖాజీపేట గ్రామ పంచాయతీ పరిధిలోని రాంసింగ్ తండాల్లో గురువారం చోటు చేసుకుంది. ఈసంఘటన వివరాలు ఎస్ఐ శివకుమార్ కథనం ప్రకారం ఇలా వున్నాయి..ఖాజీపేట గ్రామ పంచాయతీ పరిధిలోని రాంసింగ్‌తం డాకు చెందిన కాట్రోత్ రవి(38) తనకున్న పొలంలో వ్యవసాయం చేసుకుంటు జీవనం కొనసాగిస్తున్నాడు. బుదవారం రాత్రి కుటుంభ సభ్యులందరు బోజనం చేసిన అనంతరం కాళేశ్వరం కాలువ పక్కనే ఉన్న పొలం వద్దకు వెళ్ళివస్తానని చెప్పి వెళ్ళాడని తెలిపారు.పొలాన్ని చూసి వస్తానని చెప్పి వెళ్ళి తిరిగి రాలేదని తెలిపారు. దీంతో అదే రాత్రి కుటుంభ సభ్యులు అతని ఆచూకి కోసం ఎంత వెదికినా కనబడలేదు. కాగా గురువారం ఉదయం మృతుడి బార్య లక్ష్మి, కొడుకు గోపాల్ లు వెతుకుతుండగా వారి ఇంటికి కొద్ది దూరంలో ఉన్న కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో బాగంగా తవ్విన కాలువలో ప్రమాద వశాత్తున కాలు జారి పడి నీటిలో తేలుతూ ఉండగా బయటకు తీశారు. కాగా అప్పటికే కాట్రోత్ రవి మృతి చెందాడని తెలిపారు.మృతుడికి బార్య లక్ష్మి, ముగ్గురు కొడుకులు గోపాల్, భాస్కర్, సుమన్ లు ఉన్నారు, మృతుడు కాట్రోత్ రవి అతి పేద వాడైనందున అతని కుటంబాన్ని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని ఖాజీపేట సర్పంచ్ హేమలత మదన్‌మోహన్ కోరారు. కాట్రోత్ రవి మృతి చెందడంతో గ్రామంలో విషాద చాయలు అలుముకున్నాయి. మృతుడి బార్య లక్ష్మి పిర్యాధు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శివకుమార్ తెలిపారు.

ఎన్‌సిసి కేడెట్ల వివరాలను నమోదు చేసుకుంటున్న అధికారులు

స్పెషల్ నేషనల్ ఇంటిగ్రేషన్ క్యాంపుకు కేడెట్లు

గజ్వేల్, అక్టోబర్ 12 (ప్రభాతవార్త): గజ్వేల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల బాలుర సముదాయంలో గురువారం ప్రారంభమైన స్పెషల్ నేషనల్ ఇంటిగ్రేషన్ ఎన్‌సిసి క్యాంపుకు దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి ఎన్‌సిసి కేడెట్లు హాజరైనట్లు క్యాంపు కమాండెంట్ కల్నల్ సునీల్ అబ్రహం తెలిపారు. దేశ నలుమూలల నుండి జమ్మూ మరియు కాశ్మీర్, లడక్, బీహార్, జార్ఖండ్, రాజస్థాన్, పశ్చిమ బెంగాల్, తమిళనాడు, అండమాన్ నికోబార్, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, గోవా, తెలంగాణ, ఢిల్లీ, గుజరాత్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌ఘడ్, ఒరిస్సా, ఉత్తరప్రదేశ్, సిక్కిం, కేరళ, లక్షద్వీప్‌ల నుండి సీనియర్ డివిజన్, సీనియర్ వింగ్ కేడెట్లు, ఎన్‌సిసి అధికారులు క్యాంపుకు వచ్చినట్లు డిప్యూటీ కమాండెంట్ కల్నల్ పీఎస్ నందా తెలిపారు. క్యాంపు శిక్షణ నిర్వహణకు సంగారెడ్డి బెటాలియన్ నుండి సుబెదార్ మేజర్ సురేందర్ గరుంగ్, సుబెదార్ శివశంకర్, లెఫ్టినెంట్ ఆఫీసర్ భవాని, లెఫ్టినెంట్ మనోజ్‌లు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలను తీర్చడంలో దుర్గాప్రసాద్‌కు సాటిలేరు

గజ్వేల్, అక్టోబర్ 12 (ప్రభాతవార్త):

గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 16వ వార్డు కౌన్సిలర్ తలకొక్కుల భాగ్యలక్ష్మి దుర్గాప్రసాద్ నిత్యం ప్రజల వెంటే ఉంటూ ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తీరుస్తూ ప్రజా సంక్షేమానికి పాటుపడుతున్నారని పద్మశాలి సంఘం నాయకులు పేర్కొన్నారు. గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని ఆశాజ్యోతి కేంద్రంలో హెచ్ఐవి బాధిత చిన్నారులకు బ్రెడ్, పండ్లు అందజేశారు. ఈ సందర్భంగా తలకొక్కుల దుర్గాప్రసాద్ మాట్లాడుతూ పద్మశాలి సంఘం బలోపేతం కోసం తనవంతు కృషి చేస్తానని, ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు పద్మశాలి సంఘం నూతన కమ్యూనిటీ హాల్‌కు నిధులు మంజూరు చేసి మంత్రి హరీష్‌రావు చేతులమీదుగా ప్రారంభించుకోవడం అభినందనీయమన్నారు. అనంతరం చిన్నారులకు అన్నదానం నిర్వహించారు. తలకొక్కుల లక్ష్మణ్, తుమ్మ శ